కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 5 జనవరి 2024 16 పేజీలు

## జనవరి ఆరు వరకు ప్రజలు దరఖాస్తులను స్వీకరించాలి

16లో...



# సమస్యల పుట్ట..
# ఆశ్రమ పాఠశాలలో తిష్ట




2 లో..

- అరకొర వసతులతో విద్యార్థుల అవస్థలు
- స్థానికంగా ఉండని ఇంచార్జ్ టీచర్
- చెడిపోయిన వాటర్ ప్లాంట్
- బోరు నీళ్లు తాగుతున్న విద్యార్థులు
- కిటికీల తలుపులకు రంధ్రాలు
- దుప్పట్లు, స్వెటర్లు, క్యాప్స్, పరుపులు లేక ఇక్కట్లు
- హాస్టల్‌లో రాత్రి పూట ఉండని ఇంఛార్జ్
- రాత్రి వేళలో విద్యార్థులకు ఆపద వస్తే అంతే
- మూలకు పడ్డ బయోమెట్రిక్ మిషన్
- పర్యవేక్షించని అధికారులు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పట్టించుకోవాలంటున్న విద్యార్థులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థులకు మెరుగైనా, నాణ్యమైన విద్యను అందించేందుకు జిల్లాలోనే ఒకే గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసింది. ఆ పాఠశాలలో సమస్యల పుట్ట తిష్ట వేసి కూర్చోంది. విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా అధికారులు పర్యవేక్షించకపోవడంతో హాస్టల్ ఇంఛార్జ్ విద్యార్థుల సమస్యలను గాలికి వదిలారు. ప్రతి నిత్యం చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో రాత్రిపూట విద్యార్థులకు చలికి గజ గజ వణికిపోతున్నారు. తాగడానికి మంచినీళ్లు లేకపోవడంతో బోరు నీళ్లే విద్యార్థులకు దిక్కయ్యాయి. పుట్టెడు సమస్యల మధ్య విద్యార్థుల చదువులు గండంగా మారాయి. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం.



2లో...

### ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా

## తొలి మెట్టు కార్యక్రమం అమలు

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా తొలి మెట్టు కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో పర్యటించి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైమరీ టీచర్స్ కాంప్లెక్స్ మీటింగ్‌లో ఉపాధ్యాయులు ప్రదర్శిస్తున్న టిఎల్ఎం ద్వారా విద్యా బోధనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

### అర్హత గల
## ప్రతి కుటుంబం నుంచి
# దరఖాస్తులు స్వీకరించాలి

- ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలి
- ప్రజా పాలన సదస్సులు ముగియగానే దరఖాస్తుల్లోని డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలోని అర్హత గత ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు.



2లో...

## బడీడు పిల్లలను పనులకు
## పనులకు దూరంగా ఉంచాలి

2లో...



# సమస్యల పుట్ట.. ఆశ్రమ పాఠశాలలో తిష్ట

మొదటి పేజి తురువాయి..





తాగడానికి మంచీనీళ్లు లేకపోవడంతో బోరు నీళ్లే విద్యార్థులకు దిక్కయ్యాయి.పుట్టెడు సమస్యల మధ్య విద్యార్థుల చదువులు గండంగా మారాయి. విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం.. కోనరావుపేట మండల కేంద్రంలో 2004 సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు ఒక బాలుర ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేసింది. 3వ తరగతి నుంచి 8వ తరగతి నిర్వహిస్తుండగా, అందులో 68 మంది విద్యార్థులకు చదువుకుంటున్నారు.ఇందులో హెచ్ఎం డిప్యూటేషన్ పై కమీషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగా, ఒకరు ఇంచార్జీ ఉపాధ్యాయురాలు, ఇద్దరు కాంట్రాక్టర్ పై విధులు నిర్వహిస్తుండగా, 7 ఉపాధ్యాయులు అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నారు. నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో కుక్కర్,మరోకరు అవుట్ సోర్సింగ్ కుక్కరుగా విధులు నిర్వహిస్తూ, విద్యార్థుల బాగోగులు చూసుకుంటున్నారు. స్థానికంగా ఉన్న గెస్ట్ హౌజ్‌లో నివాసం ఉండాల్సిన ఇంచార్జీ ఉపాధ్యాయురాలు పట్టణం నుంచి వస్తూ వెళ్లుతోంది. పాఠశాలలో నెలకొన సమస్యల పట్ల కనీసం స్పందించడం లేదు. విద్యార్థులకు కనీస అవసరాలైనా మరుగుదొడ్లు, స్నానాల గదులకు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదు. హాస్టల్ గదులకు కిటికిల తలుపులకు రంధ్రాలు పడడంతో గదులోకి చల్లని గాలులతో పాటు దోమలు కూడా వచ్చి విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాయి. కనీసం విద్యార్థులకు దోమ తెరలు సైతం లేకపోవడం, అధికారులకు విద్యార్థుల పట్ల శ్రద్ధ తెలుస్తోంది. గత యేడాది మాత్రమే దుప్పట్లు పంపిణీ చేయగా,చల్లికి తట్టుకోలేక ఇంటి నుంచి తెచుకున్న దుప్పట్లు, బొంతలతో కాలం వెల్లదీస్తున్నారు.ఈ పాఠశాలకు వస్తుంటారు.డైనింగ్ హాల్‌లో కరెంట్ కనెక్షన్ లేకపోవడంతో రాత్రి పూట ఆరు బయట విద్యార్థులు భోజనం చేస్తున్నారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్ పని చేయకపోవడంతో బోరు మోటర్ నీళ్లను విద్యార్థులు తాగుతుండగా, ఉపాధ్యాయులు మాత్రం బయట నుంచి మినరల్ నీళ్లు తాగుతున్నారు. మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. బయోమెట్రిక్ మూలకు పడగా, సీసీ కెమెరాలు మాత్రం నేల వైపు చూస్తున్నాయి. వాటిని మరమ్మతులు చేసేందుకు అధికారులు మరిచిపోయారు. ఇంచార్జీ ఉపాధ్యాయులు నివాసం ఉండే గెస్ట్‌హౌజ్‌కు తాళాలు తీయడం లేదు. అదేవిధంగా కంప్యూటరీ గదికి ఎప్పుడూ తాళం వేసి ఉంటుంది.పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మాత్రం కొద్ది నెలలకు వేతనాలు లేక అవస్థలు పడుతున్నారు. ఎవరైనా ఆశ్రమ పాఠశాలకు వచ్చి అడిగితే ఇంచార్జీ మాత్రం ఆఫీస్ పని మీద వెళ్లిందనీ సమాధానం చేప్పడం ఇక్కడ అనవాయితీగా మారింది. రాత్రి పూట హాస్టలో విద్యార్థులకు ఏమైనా అత్యవసరమైనా అవసరాలు తీర్చేందుకు అందుబాటులో ఉండకపోవడం విశేషం.కరెంట్ స్విచ్ బోర్డులు ప్రమాదకరంగా మారిన, వాటికి మరమ్మతులు చేయించడం మరిచారు.ఫ్యాన్‌లు నాసికరం ఏర్పాటు చేయడంతో ఆవికాస్త పని చేయడం లేదు. 2017లో ఇక్కడ విద్యార్థి ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆప్పట్లో సంచలనం రేపింది. ఈ పాఠశాలలో రుద్రంగి,మానాల,చందుర్తి,ఎల్లారెడ్డిపేట,మాచారెడ్డి,ఇల్లంతకుంట గ్రామాల నుంచి విద్యార్థులు చదువుకుంటున్నారు. గురువారం హాస్టల్‌లో విధులు నిర్వహించాల్సిన ఇంచార్జీ ఉపాధ్యాయురాలు లేదా అని అడిగిన వివరాలకు, అక్కడే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ముగ్గురు మనిషికోక సమాధానం చెప్పడం విశేషం. ఇన్ని సమస్యలు నిత్యం హాస్టల్‌లో తాండవం చేస్తున్న, ఉన్నతాధికారుల పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు రెక్కిస్తున్నాయి.ఈ విషయమై ఇంచార్జీ ఉపాధ్యాయురాలు గీతాభావనిని విరణ కోరగా, నిధులు లేక పనులు చేస్తాలేమన్నారు. వాటర్ ప్లాంట్‌ను రిపేరు చేస్తామని అనుకుంటే ఎవరూ రావడం లేదు. కిటికిలకు రిపేరు చేయించే పని నాది కాదన్నారు. ఒక్కదాన్ని నేనేమి చేయాలే అనే నిర్లక్ష్యం సమాధానం చేపడం విద్యార్థుల పట్ల ఉపాధ్యాయురాలుకు ఉన్న శ్రద్ధ తెలుస్తోంది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి, విద్యార్థులు పడుతున్న అవస్థల నుంచి విముక్తి కల్పించాలని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కోరుతున్నారు.



**చలికి నిద్ర పడుతలేదు.. - ఆకాష్, 4వ తరగతి విద్యార్థి**

హాస్టల్‌లో పడుకునేటప్పుడు చలి బాగా పెట్టడంతో నిద్ర పడడంలేదు. దుప్పట్లు లేక ఇంటి నుంచి తెచ్చుకున్నాం. గత యేడాది ఇచ్చిన దుప్పట్లు మాత్రమే అవస్థలు పడుతున్నాం. కొత్త వాటికి ఇస్తలేరు. కిటికిలకు తలుపులు లేక పోవడం చలితో పాటు దోమలు కూడా వస్తున్నాయి.

**దుప్పట్లు,స్వేటర్లు లేక ఇబ్బంది పడుతున్నాం. - విష్ణువర్థన్, 7వ తరగతి విద్యార్థి**

రోజు చలి బాగా పెట్టడంత ఈ సారి దుప్పట్లు ఇవ్వలేదు. స్వేటర్లు కూడా ఇవ్వలేదు. బెడ్‌ల పై కూడా పరుపులు లేకపోవడం దాని చలితో పాటు కిటికిల నుంచి వచ్చే చలికి ఇబ్బంది అవుతోంది. మరుగుదొడ్లు,స్నానాల గదులు సరిపడక లేక రోజు అవస్థలు పడుతున్నాం.

# అర్హత గల ప్రతీ కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరించాలి

మొదటి పేజి తురువాయి..

గురువారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ, వేములవాడ గ్రామీణ మండలం మల్లారం, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడారు. కౌంటర్‌లను పరిశీలించి, దరఖాస్తు అర్జీల స్వీకరణ విధానాన్ని పరిశీలించారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మట్లాడుతూ డిసెంబర్ 28న ప్రారంభమైన ప్రజా పాలన కార్యక్రమం ఈ నెల జనవరి 6 వరకు ప్రజా ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అధికారుల బృందాలు నిర్దేశిత షెడ్యూల్ మేరకు ప్రతి గ్రామ, వార్డులో ప్రజా పాలన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినందున అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబం నుంచి దరఖాస్తులటు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు చెప్పామని అన్నారు. మహిళలు, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేశామని అన్నారు. ఆరు గ్యారెంటీల కోసం కాకుండా ఇతర సమస్యల పరిష్కారం కోసం వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించేందుకు జనరల్ కౌంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. దరఖాస్తుదారుల సందేహాల నివృత్తికి, దరఖాస్తు పూరించడంతో సహాయాకారిగా ఉండేందుకు హెల్ప్ డెస్క్ కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించాలని చెప్పారు. ప్రజా పాలన సదస్సులు ముగియగానే దరఖాస్తులోని డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులున్నారు.



## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా

# తొలి మెట్టు కార్యక్రమం అమలు



మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ప్రైమరీ టీచర్స్ కాంప్లెక్స్ మీటింగ్‌లో ఉపాధ్యాయులు ప్రదర్శిస్తున టిఎల్ఎం ద్వారా విద్యా బోధనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల విద్యా ప్రమాణాలు దృఢంగా నెలకొల్పేందుకు తొలి మెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని, ప్రతి విద్యార్థికీ కనీస విద్య ప్రమాణాలు అలందే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూరినల్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం, సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

# బడీడు పిల్లలను పనులకు దూరంగా ఉంచాలి

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త :** బడికి వెళ్ళాల్సిన పిల్లలను కూలీ పనులలో ఉండకూడదని, వారిని తిరిగి బడులకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్‌పై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. తప్పిపోయిన పిల్లల కొరకు ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూడా జనవరి 1 నుండి 31 వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీసు, లేబర్, విద్యాశాఖ, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో బృందాలుగా ఏర్పడి 18 సంవత్సరాలలోపు పిల్లలను రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులను పాఠశాలలో చేర్పించే విధంగా చూడాలని, పిల్లలకు ఏదైనా ఆపద ఉంటే చైల్డ్ హెల్త్ లైన్ 1098 ఫోన్ చేస్తే సంబంధించిన అధికారులు వచ్చి సహాయం అందిస్తారని తెలిపారు. 15 నుండి 18 సంవత్సరాల పిల్లలను పనిలో నియమించినట్లయితే రిస్క్ చేయాలని, హోటల్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు, గ్రానైట్ క్వారీలు, షాపులు మొదలైనవన్నీ సందర్శించి నిర్వాహకులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంతవరకు రక్షించిన పిల్లలందరూ పాఠశాలకు వెళ్తున్నారా లేదా చూడాలని తెలిపారు. అనంతరం ఆపరేషన్ స్మైల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, సీడబ్ల్యూసీ చైర్మన్ ధనలక్ష్మి, పరిశ్రమల శాఖ అధికారి నవీన్, లేబర్ కమీషనర్ సామిల్, డీసీపీ ఓ శాంత, సీహెచ్ఎల్ సంపత్, సఖీ అధికారి లక్ష్మీ, ఎస్సై అన్వర్, సీడీపీవోలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



## ఫీజు చెల్లించలేదని విద్యార్థినిని బస్సులోనుండి దించిన ప్రైవేట్ స్కూల్

### డీఈఓకు ఫిర్యాదుచేసిన తల్లిదండ్రులు.. పాఠశాలపై ఆరోపణలు ఎన్నిఉన్నా చర్యలు శూన్యం

మానకొండూర్, ప్రభాతవార్త :

ప్రైవేట్ విద్యాసంస్థల యజమానుల ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టరాజ్యాంగా వ్యవహరిస్తూ విద్యార్థుల నుండి ఫీజుల పేరుతో అధిక దోపిడి చేయడమే కాకుండా ఫీజు కట్టని విద్యార్థులపై మానసికంగా ఒత్తిడి చేస్తున్నారని నిదర్శనానికి మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామంలో యుకేజీ విద్యార్థిని ఫీజు చెల్లించలేదని స్కూల్ బస్సులో నుండి మార్గ మధ్యంలోనే దింపివేసిన సంఘటన గురువారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన విద్యార్థిని తండ్రి ప్రతాప్ ఆపాఠశాలపై చర్యలు తీసుకోవాలని డీఈఓకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే వేగురుపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్ కూతురు మండల కేంద్రంలోని వేద స్కూల్‌లో యుకేజీ చదువుతుంది. రోజులాగే గ్రామానికి స్కూల్ వ్యాన్ వచ్చి విద్యార్థులను ఎక్కించుకున్నారు. అలాగే ప్రతాప్ కూతురును కూడా స్కూల్ వ్యాన్ లో ఎక్కించుకుని కొంతదూరం వెళ్లాక మార్గమధ్యంలో స్కూల్ ఫీజు చెల్లించలేదని ఆచిన్నారిని వ్యాన్లో నుండి దించేసి వెళ్లిపోయారు. వ్యాన్లోనుండి దిగిన పాప ఏడుస్తూ గ్రామస్తులకు కనిపించడంతో ఆపాపను వాళ్ల తాతవద్దకు చేర్చారు. దీంతో ఆగ్రహానికి గురైన పాప తల్లిదండ్రులు మా పాపను స్కూల్ వ్యాన్లో నుండి ఎందుకు దించారని అదే స్కూల్ వ్యాన్లో ఉన్న మహిళ టీచర్లకు ఫోన్ చేసి అడగగా పాఠశాల యాజమాన్యం ఆదేశాల మేరకు ఫీజు చెల్లించని విద్యార్థులకు వ్యాన్‌లో నుండి దింపడం జరిగిందని వారు తెలిపారు. దీంతో పాప తల్లిదండ్రులు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేస్తూ ఫీజు విషయంలో చిన్నారి పాపపై మానసికంగా ఒత్తిడి చేయడంవల్ల ఏడుస్తూ జ్వరం వచ్చిందని ఆపాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పాప తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. వేద పాఠశాలపై గతంలో నుండి ఎన్నో ఆరోపణలు ఉన్నా సంబంధిత జిల్లా మండల అధికారులు చర్యలు తీసుకోవడంలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వేద పాఠశాల కరస్పాండెంట్ సాయంత్రం వేళ వేగురుపల్లి గ్రామంలోని విద్యార్థిని తల్లిదండ్రుల వద్దకు వెళ్లి బ్రతిమిలాడుకున్నారు. అయినప్పటికీ విద్యార్థిని తల్లిదండ్రులు వినకపోవడంతో కరస్పాండెంట్ వెళ్లిపోయాడు. పాఠశాల కరస్పాండెంట్‌కు గత కొన్నేళ్లుగా జిల్లా బీఆర్ఎస్ నేత అండ ఉందని చెప్పుకుంటున్నాడు. ఫీజు పేరుతో విద్యార్థులను మానసికంగా ఒత్తిడి చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటన మండలంలో పునరావృత్తం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

## గంజాయి నిల్వ, సరఫరా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం కమిషనరేట్ పరిధిలో గంజాయి నిల్వ, సరఫరా, అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు రామగుండం సిపి రెమా రాజేశ్వరి తెలిపారు. ఈ మేరకు సిపి ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నారు. విస్తృతంగా గాలింపు చేపట్టి గంజాయి సరఫరా, నిల్వ, అమ్మకాలు చేసే వారిని పట్టుకోవడం, గంజాయి అనేది రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి రాకుండా చేస్తే చాలా వరకు కట్టడి చేసినట్లే అవుతుందని భావించి ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు గంజాయి స్మగ్లింగ్, రవాణా చేస్తూ పట్టుబడి జైలు నుంచి వచ్చాక ఇప్పుడేం చేస్తున్నారు తదితర విషయాలను క్షేత్ర స్థాయిలో విశ్లేషణ చేస్తూ ముందస్తు చర్యలలో భాగంగా బైండోవర్ చేయడం, గంజాయి వాడే అడ్డాలు,



ప్రాంతాలను గుర్తించి, గంజాయి సేవించే వారికి కౌన్సెలింగ్ ఇస్తూ గంజాయి వాడవద్దని, దానిని ఉపయోగించడం వల్ల కలిగే నష్టాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ మేరకు గురువారం గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలోని విఠల్ నగర్, తిలక్ నగర్ ప్రాంతాలకు చెందిన ఇద్దరు నిందితుల వద్ద నుంచి చిన్న చిన్న ప్యాకెట్‌లలో నింపిన 80 గ్రాముల డ్రై గంజాయిని పట్టుకొని వారిని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని వన్‌టౌన్ పోలీసు వారికి అప్పగించడం జరిగింది.

## సిఅండ్ఎండిని కలిసిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్




గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాలరీస్ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ నాయకులు సింగరేణి నూతన సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌ను గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిఅండ్ఎండి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు యాట ఓదెలు, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగారపు లింగమూర్తి, కేంద్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆరేపల్లి రామచందర్, అడ్వైజర్ పులి మోహన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ దామెర ప్రవీణ్, ఉపాధ్యక్షులు వి.కెనడి, అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు బడికెల కృష్ణ, నిలబోయిన కుమార్, అంబేద్కర్, మురళి, వెంకటేష్, కోడెం సురేష్‌బాబు, ఉమేందర్, దేవేందర్, నాగయ్య, సురేష్, చెల్పూరి శ్రీనివాస్, అశోక్, స్వామి, అర్జున్ తదితరులున్నారు.

## ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన వలస కూలి ఆత్మహత్య

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన వలస కూలి గురువారం ఉదయం ఉరి వేసుకొనిఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌గడ్ రాష్ట్రానికి చెందిన పాండ్రు(38) కూలి పని కోసం రుద్రంగి వచ్చి జీవనం సాగిస్తున్నాడు. పాండ్రుకు తన మొదటి భార్యకు పిల్లలు కాకపోవడంతో 4 సంవత్సరాల క్రితం రెండవ భార్య భీమ్లాను వివాహం చేసుకున్నాడు. రెండవ భార్యకు కూడా పిల్లలు కాకపోవడంతో తరుచు ఇంట్లో గొడవలు జరుగుతుండేవని, దీంతో మనస్థాపానికి గురైన పాండ్రు గురువారం ఉదయం ఇంట్లో బాత్‌రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. పాండ్రు రెండవ భార్య భీమ్లా



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన దేశంలోని ప్రముఖ చిహ్నాలైన ఎర్రకోట ముఖ ద్వారం, ప్రేమకు చిహ్నం తాజ్ మహల్ ఎగ్జిబిషన్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ 60 రోజుల పాటు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజస్విప్రకాష్, ముస్తాఫా, నడిపల్లి రాంమోహన్ రావు, నాయకులు ఫక్రుద్దీన్, తిప్పారపు శ్రీనివాస్, యుగేందర్, మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, బొమ్మక రాజేష్, తదితరులు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎండి.అస్లాం, మేనేజర్లు అంబుల శ్రీనివాస్, అంకిత గుప్తా, వి.సాగర్‌తోపాటు తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## ఆకస్మాత్తుగా లారీలో మంటలు..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ మండలం సింగాపూర్ ప్రధాన రహదారి నుండి వస్తున్న లారీలో ఆకస్మాత్తుగా మంటలు చెలరగడంతో స్థానికంగా ఉన్న వ్యక్తి హుటాహుటిన అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా హుటాహుటిన వచ్చి మంటలు ఆర్పి, ఎంతో మంది ప్రాణాలను కాపాడినట్లు సింగాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం తన బంధువు అయిన ప్రభాకర్ తన వ్యక్తిగత ఫోన్‌కు ఫోన్ చేసి హుజురాబాద్ మండలం సింగాపూర్ ప్రధాన రహదారిపై ఆగి ఉన్న లారీలో నుండి మంటలు చెలరేగుతున్నాయని తెలపడంతో హుటాహుటిన అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు అగ్నిమాపక ఎస్‌హెచ్‌వో రాజయ్య తెలిపారు. మంటలు ఆర్పిన వారిలో ఎల్‌వో సురేందర్, రాజు, అనిల్‌కుమార్‌లు ఉన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ గుడి చెరువులో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పట్టణ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో చెరువులో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహంపై రెబల్ అని పచ్చ బొట్టు రాసి ఉంది. సుమారు 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మగ మృతదేహాన్ని ఎవరైనా గుర్తిస్తే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సిఐ పేర్కొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అనారోగ్యంతో బాధ పడుతూ జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తంగళపల్లి శ్రీనివాస్ (53) వ్యవసాయబావి వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటి నుండి వెళ్లిన శ్రీనివాస్ తిరిగిరాకపోయే వ్యవసాయ బావి వద్దకు బంధువులు వెళ్లి చూసేసరికి వ్యవసాయ బావి వద్దగల పాడుపడ్డ బావివద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య స్రవంతి పోలీస్‌లకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. గత కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతుండి, జీవితంపై విరక్తిచెంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 6న వరద కాలువకు నీటి విడుదల

### రైతాంగం ఆందోళన పడవద్దు...!!

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, ప్రభాత వార్త:

చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో వరద కాలువపై ఆధారపడి సాగు చేస్తున్న రైతాంగానికి యాసంగిలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే వరద కాలువలో నీటిని విడుదల చేయాలని కోరినట్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... వరద కాలువ ప్రాంత రైతులు వేసిన పంటలకు నష్టపోకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే కాలువ నీటిని విడుదలకు సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించినట్లు, అయితే కాలువ పరిధిలో కొన్నిచోట్ల మరమ్మత్తు పనులు చేపడుతున్న దృష్ట్యా ఈనెల 6న వరద కాలువ నీటిని విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలో కాలువ నీటిపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

## ప్రమాదకరంగా గొయ్యి



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో మంచినీటి పైప్‌లైన్ పగిలిపోగా, పైప్‌లైన్ మరమ్మత్తుల కోసం తవ్విన గోతి పూడ్చకపోవడంతో గోతి ప్రమాదకరంగా మారడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బండపల్లి గ్రామానికి రహదారిలో వారం రోజుల క్రితం గోతిని తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. ఇప్పటికైనా ప్రమాదకరంగా మారిన గోతిని పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆరెపల్లి వెంకట రాజం తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు కాసర్ల జనార్ధన్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాల్ రావు, రాజేశ్వర్ రావు, రాజేశం, బుర్ర సందీప్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పేదల ప్రభుత్వం...

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,కాంగ్రెస్ పార్టీతోనే పేదలందరికి అభివృద్ధి సాధ్యమని మానకొండూర్ ఎమ్మెల్యేకవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని నుస్తులాపూర్,పోరండ్ల గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటిలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అదికారి జయశంర్, తహసీల్దార్, కనకయ్య, యంపీడీఓ, రవిందర్ రెడ్డి,సర్పంచ్ రెడ్డి త్రివేణితిరుపతి రెడ్డి మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ,యంపిటీసీలు చింతల రజితా.కొత్త తిరుపతి రెడ్డి,బుధరాపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ గెలుపుతో మేడిపల్లి నుంచి రాజన్న ఆలయం వరకు పాదయాత్ర

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గంలోని మేడిపల్లి మండలం కాచార గ్రామం నుంచి యువకులు వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస గెలిచిన సందర్భంగా రాజన్న గుడి వరకు గురువారం పాదయాత్ర నిర్వహించారు. వారికి వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, బిసి సెల్ టౌన్ ప్రెసిడెంట్ నాగుల రాము గౌడ్, నాయకులు అబ్దుల్ రజాక్, కోయాల్కర్ మస్తాన్, వస్తాది క్రిష్ణ, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, దూలం భూమేష్, సాబీర్, ఫిరోజ్ తదితరులున్నారు.



## నేడు లూయీస్ బ్రెయిలీ జయంతి వేడుకల నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 5న శుక్రవారం లూయీస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిలా ్ల సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుల ఆశాజ్యోతి లూయీస్ బ్రెయిలీ 215వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5న శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా గల సఖీ వన్ స్టాఫ్ సెంటర్‌లో లూయీస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతంచేయాలని సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



మల్యాల, ప్రభాత వార్త:

ఇటీవల అనారోగ్యం కారణాలతో మృతి చెందిన తుక్కయ్య, మల్లేష్, గంగయ్య కుటుంబాలకు గురువారం నూకపల్లి కాంగ్రెస్ నాయకులు పరామర్శించి వారికి నిత్యావసర వస్తువులతో పాటు 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మిలిటరీ శీను, బత్తిని శ్రీనివాస్ గౌడ్, నేరల సతీష్ రెడ్డి, కనకుంట్ల జగన్, ముత్యం శ్రీను, రాజలింగం, సైదులు, అంజయ్య, సంతు వేణు, అనిల్, సాయి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ చాలన్ల చెల్లింపు రాయితిని వినియోగించుకోవాలి : ఎస్ఐ రాజేష్



రుద్రంగి ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ట్రాఫిక్ చాలన్ల చెల్లింపు రాయితిని వినియోగించుకోని పెండింగ్ చాలన్లను వెంటనే చెల్లించాలని ఎస్ఐ రాజేష్ విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ చాలన్ల చెల్లింపుకు తెలంగాణ పోలీస్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తుందని, ద్విచక్ర వాహనాలకు, ఆటోలకు 80శాతం, హెవి వాహనాలకు 60శాతం రాయితిని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వాహనాదారులు సద్వినియోగం చేసుకొని పెండింగ్ చాలన్లను వెంటనే చెల్లించాలని కోరారు. చాలన్లపై ప్రభుత్వం ఇచ్చిన రాయితి కాలం ముగిసిన తరువాత పెండింగ్ చాలన్లు ఉంటే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చారించారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలనలో పాల్గొన్న అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో షాదిఖానలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌ను మండల కాంగ్రెస్ నాయకులు గజమాల, శాలువలలతో ఘనంగా సన్మానించి ఆది శ్రీనివాస్‌తో కూడిన మెమొంటోను అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణగౌడ్, సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్‌లతో పాటు పలువురు మండల స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ప్రజాపాలనలో కార్యక్రమంలో 1423దరఖాస్తులు



కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీ పథకాలు మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి పట్టణంలో 33వార్డులో దరఖాస్తులతో నేటితో మొత్తం 21,453దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. పట్టణంలో 1వ, 24వ వార్డులో గల కేంద్రాలను ఆర్డీఓ రాజేశ్వర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన ఎఫ్‌టీడీ క్రికెట్ టోర్నమెంట్



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లోని డైమండ్ గ్రౌండ్‌లో ఎఫ్‌టీడీ వారి ఆధ్వర్యంలో టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నెల రోజుల నుండి 32టీంలతో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో ఫైనల్‌లో ఎం స్టార్, రాయల్ టీం చేరగా అందులో ఎం-స్టార్ టీం విన్నర్‌గా, రాయల్ టీంలు రన్నర్‌గా నిలిచాయి. ఈ టీంలకు కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రవీణ్, రవికుమార్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు శ్రీరాముల వారి అక్షింతలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు మాదాపూర్ కాలనీలో పట్టణ బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జ్ ముల్క ఆంజనేయులు ఆధ్వర్య ంలో గడప గడపకు అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలు స్థానిక హన్మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, నాయకులు గట్ల శివకుమార్, ధనుంజయ్‌జ, దుర్గాప్రసాద్, చింతకింది గోపాల్, రాజశేఖర్, అశోక్, శ్రవన్, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే



## ఆర్డీవో నర్సింహమూర్తి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జగిత్యాల ఆర్డీవో కె.నర్సింహమూర్తి అన్నారు.గురువారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో కె.నర్సింహమూర్తికి పుష్పగుచ్ఛం అందించి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ 14567 ఉందని,వారిని నిరాదరిస్తున్న,వేదిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చున్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు.గతంలో టీ రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందించిన సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం మేరకు తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కూతుర్లు, కోడళ్లకు కౌన్సిలింగ్‌లు చేస్తూ పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల అభినందించారు.అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఆదర్శ ప్రజా ఆర్డీవోగా కొద్ది కాలానికే నర్సింహమూర్తి పేరు తెచ్చుకున్నారని, వయోధికుల కేసుల పరిష్కారంలో నెంబర్ వన్‌గా నిలిచారని కొనియాడారు.గతంలో డివిజన్‌లో పరిష్కారం అయిన కేసులను వివరించారు.తమ రాష్ట్ర అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందని,ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు అభ్యర్థన మేరకు కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు ఆదేశాలు జారీచేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాద్యాక్షులు పిసి హన్మంత్‌రెడ్డి, బొల్లం విజయ్,ఎండి యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు సతీష్‌రాజ్,కార్యదర్శి మానాల కిషన్,ఎండి ఎక్బాల్, సయ్యద్, మండలాల, గ్రామాల సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ ప్రతినిదులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# ప్రజల వద్దకే ప్రజాపాలన

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**వెల్గటూర్,ప్రభాతవార్త :**

ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ధరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ధరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పత్రాలను అధికారులకు అందజేయాలని సూచించారు.కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ప్రజలు మార్పు కోసమే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని,ప్రజలకు ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేస్తామని అడ్లూరి స్పష్టం చేశారు.ప్రతి నిరుపేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందించడమే నా లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిడివో సంజీవరావు,తాహశీల్దార్ శేఖర్,సర్పంచ్ రాందేని రమా–కోటయ్య,ఉపసర్పంచ్ స్వామి,వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి,రాజేంధర్,కాంగ్రెస్ కార్యకర్తలు,మండల నాయకులు,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశంగౌడ్ దంపతులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామిని బుధవారం మాజీ మంత్రి మాజీ రాష్ట్ర ఆర్థిక చైర్మన్ రాజేశంగౌడ్– శ్యామలదేవి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజేశంగౌడ్‌తో పాటు తన మిత్రుడు రఘునాథరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సేకరించారు.



# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన ఎర్రోజు తక్షిల్



**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 67వ జాతీయ స్థాయి పాఠశాలల క్రికెట్ పోటీలకు కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఎర్రోజు తక్షిల్ ఎంపికయ్యాడు.జనవరి 16 నుండి 23 వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగబోయే అండర్ 17 బాలుర క్రికెట్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొననున్నాడు.డిసెంబర్‌లో గద్వాల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్ మెన్‌గా మొదటిస్థానంలో నిలిచారు.రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచిన తక్షిల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయినట్లు జగిత్యాల జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ లక్ష్మిరాం నాయక్,ఉమ్మడి జిల్లా అండర్ 17 క్రికెట్ కోచ్ లింగంపెల్లి డెవిడ్సన్ తెలియజేశారు.తక్షిల్ ప్రస్తుతం కొడిమ్యాలలోని విస్డమ్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన తక్షిల్‌ను పాఠశాల ప్రిన్సిపల్ దీకొండ అశోక్,కొడిమ్యాల క్రికెట్ క్లబ్ అధ్యక్ష,ఉపాధ్యాక్షులు రాపర్తి లక్ష్మణ్,సామ సురేంధర్‌రెడ్డి,కొడిమ్యాల క్రీడాకారులు,గ్రామస్తులు అభినందించారు.

# జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ కోచ్‌గా శ్రీరామ్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

జనవరి 3 నుండి చత్తీస్‌ఘడ్‌లో ప్రారంభం కానున్న జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ఐ అండర్ 17 బాలికల టీమ్‌కు బాస్కెట్ బాల్ జట్టు కోచ్‌గా స్కిర్మిష్ బాస్కెట్‌బాల్ అకాడమీ కోచ్ శ్రీరామ్ ఎంపిక అయ్యారు.జగిత్యాల జిల్లా నుండి జాతీయ స్థాయి కోచ్‌గా ఎంపిక అవడం పట్ల జగిత్యాల జిల్లా పిఈటిల బృందం అభినందించారు.

# రాష్ట్ర భ్రుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

## ప్రజాపాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని పచ్చునూర్, నిజాయతిగూడెం, పెద్దూరుపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చునూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి రాధిక

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

శ్రీనగర్ కాలనీ వావిలాల గంగాధర్ (ఇంటెలిజెన్స్) తండ్రి వావిలాల బక్కయ్య గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ సతీమణి రాధిక,వార్డు కౌన్సిలర్ వొద్ది శ్రీలత.



# కొండగట్టులో అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గల శ్రీరాముల వారి ఆలయంలో అయోధ్య శ్రీరామ అక్షింతలను ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపుకున్న అనంతరం కొండగట్టు తోపాటు దిగువ ప్రాంతంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్ లతో పాటు స్థానిక నాయకులు బుర్ర ఆంజనేయులు గౌడ్, గుర్రం మల్లేశం, దొమ్మాటి తిరుపతి తదితరులు శ్రీరామ నామస్మరణతో ఇంటి దగ్గరికి అక్షింతలను పంపిణీ చేశారు.



# మెట్‌పల్లి వార్త



## త్రిశక్తి ఆలయం ముఖద్వారం ముందు గోడ నిర్మించింది దుండగులు కాదు...సేవకులము



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని త్రిశక్తి ఆలయం ముఖద్వారం ముందు ఈనెల 2న రాత్రిసమయంలో అడ్డంగా గోడ నిర్మించి దుండగులు కాదని చెన్నకేశవనాథ ఆలయ సేలకులని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి త్రిశక్తి ఆలయ కమిటి సభ్యులు కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారాని చెన్నకేశవనాథ ఆలయ సేవకులు గురువారం తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితమే మున్సిపల్ గత పాలకవర్గం సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో ఉన్న కుల సంఘ పెద్దలు పాలకవర్గ సభ్యుల మధ్య చేసిన ఒప్పందం ప్రకారం త్రిశక్తి ఆలయానికి 120గజాల స్థలం అవసరం ఉందని చెన్నకేశవనాథస్వామి ఆలయంకు సంబంధించి భూమిని తీసుకున్నారాని తెలిపారు. ఇట్టి మొదటి ఒప్పందం ప్రకారం త్రిశక్తి ఆలయం తూర్పు దిక్కున ద్వారం ఏర్పాటు చెస్తామని చెప్పారాని తెలిపారు. రెండో ఒప్పందం ప్రకారం త్రిశక్తి ఆలయం ముందర మేమే గోడ నిర్మాణం చేస్తామని చెప్పి 35గజాల బెట్‌తో మూడు ఫీట్ల ఎత్తుతో చిన్నగోడ కూడ త్రిశక్తి ఆలయం వారు నిర్మాణం చేసారు తర్వాతనే వారు అమ్మవారి ఆలయానికి ధ్వజస్థంభం నిర్మాణం చేసుకన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి చెప్పిన త్రిశక్తి ఆలయ కమిటి సభ్యులు ఇప్పటి వరకు గోడ నిర్మాణం చేయలేదని తెలిపారు. ఒప్పందంలో భాగంగానే ఈనెల 2న రాత్రి చెన్నకేశవనాథ స్వామి సేవకులైన మేమే చెన్నకేశవనాథ స్వామి ఆలయ భూములు కాపాడే భక్తులుగా గోడ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రజలు తెలసుకోవాల్సిన అవసరం ఉందని తప్పుడు ప్రచారం చేసే వారి మాటలు నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవనాథ ఆలయ సేవకులు గోరుమంతుల సురేంధర్, పొట్టప్రేమ్, గోరుమంతుల మారుతి, పొట్ట రాజేంధర్, గద్దల బాలరాజు, పర్సు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌లు తెలిపారు. గురువారం మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులో ఓ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో లేదని ఎవరూ అధైర్యపడవద్దని తాను అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలబడుతానని నియోజకవర్గ ప్రజల గొంతు అసెంబ్లీలో వినిపిస్తానని తెలిపారు. ప్రజల తరుపున ఎల్లప్పుడూ పోరాడుతానని కెసిఆర్ ప్రభుత్వం గత పదేళ్ళల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచిందని దురదృష్టవశాత్తు మనప్రభుత్వం ఈసారి రాలేకపోయిందని రానున్న రోజుల్లో ఎంపి ఎలక్షన్స్, మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని దీమా వ్యక్తం చేశారు. బిజెపి నినాదం జై మోడీ, కాంగ్రెస్ నినాదం జై సోనియా కానీ బిఆర్ఎస్ నినాదం జై తెలంగాణ అని గర్వంగా చెప్పుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, పార్టీమండల అధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, ఎలాల దశరథ్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల్ల రైతుల సహకారం అభినందనీయం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వ్యవసాయ కస్టమర్ చార్జీల బిల్లుల చెల్లింపులో వెల్లుల్ల రైతులు ఆదర్శనీయంగా నిలిచారాని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో 1165వ్యవసాయ సర్వీస్‌లకు గాను 1165 మంది విద్యుత్ కస్టమర్ చార్జీలు రూ.4.24లక్షలు ఒకేరోజు గురువారం నూరు శాతం చెల్లించి జిల్లాలో ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ బిల్లులు అన్‌లైన్‌లో చెల్లించడం అలవాటుగా చేసుకోవాలని దీని ద్వారా సిబ్బందిపై పనిభారం తగ్గడంతో పాటు రైతులకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. విద్యుత్ సంస్థ ఆర్థికంగా పలు సమస్యలతో ఇబ్బంది పడుతుందని వీటిని అధిగమించడానికి వినియోగదారులు సకాలంలో తమ బిల్లులు చెల్లించి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పలి్ల ఏడిఈ మనోహర్,ఏఈ లు నవీన్, అమరేంధర్, సిబ్బంది సీతారాం నాయక్, శ్రీధర్, శివ, జలపతి, దిలిప్, ట్రాన్స్‌ఫార్మర్ కమిటి చైర్మెన్‌లు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని 19,21,22,24 వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణలు, మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్‌లు గురువారం పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై లబ్దిదారులకు గురువారం అవగాహన చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆరు గ్యారంటల పథకాలను నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్క కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని 26వార్డులలో ప్రజలు 6గ్యారంటీల పథకాలలో ఎవరికి ఏది అవసరమో దానికి రైటు మార్క్ టిక్ పెట్టుకుని ప్రతి ఒక్కరూ సిలిండర్, కరెంట్, మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి చేయూత పథకాలను లబ్దిపొందాలన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు పట్టణ కౌన్సిలర్లు పట్టణ ప్రజలు, డిఈ, ఏఈ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. గురువారం మెట్‌పల్లి మండలంలోని రామలచ్చక్కపేట, సత్తక్కపల్లి గ్రామాలలో జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ అర్హులందరూ కూడా తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గత ప్రభుత్వ పాలనలో వ్యవహరించిన విధంగా వ్యహరించరాదని పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పాదర్శకంగా పనిచేయాలని తెలిపారు.ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు గతంలో కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాలని పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ గజ్జెల నరేష్, ఉపసర్పంచ్ పిఆర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాశీం, శంకర్, నాయకులు లక్ష్మారెడ్డి, పెరుమాండ్ల లక్ష్మి నర్సాగౌడ్, నారాయణ, రాజేశ్వర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని రత్నాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కా ంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు గురువారం పాల్గొన్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ సభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు పారదర్శకంగా వ్యవహరించి ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలని గత ప్రభుత్వంలో పనిచేసిన విధంగా చేస్తే కుదరదని రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం అటే ప్రజల ప్రభుత్వం అని పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని అధికారులు ఇందుకు పూర్తిగా సహకరించాలని కోరారు. అధికారులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ సీనియర్ నాయకులు మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాఘవులు, మల్లయ్య, కోటగిరి ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిసి సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడికి ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సిరిపురం రాజేష్‌కుమార్‌ను బిజెపి మండలాధ్యక్షుడు గుప్పిడి శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు గురువారం శాలుతో ఘనంగా సన్మానించి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం రవీంధర్, ప్రసాద్, రమేష్‌రెడ్డి,లవంగ శివ, నాగరాజు, నర్సా రెడ్డి, వినోద్, నరేష్, పాల్గొన్నారు.



## ఎల్‌ఓసి చెక్ అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన జిల్లాల శిరీష అనారోగ్యానికి గురికావడంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్యఖర్చుల కోసం మంజూరు చేసిన రూ.2,50లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి సంతప్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, ఎంపీటీసీ చలిగంటి సంపత్, జిల్లా నాయకులు గసింటి సంపత్, అంజిత్‌రావు, మండల నాయకుడు ముక్కెర సతీష్ పాల్గొన్నారు.



## నాయబ్ తహసీల్దార్ బదిలీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న శ్రావణిని జగిత్యాల ఆర్డీఓ కార్యాలయంకు బదిలీ చేసినట్లు కలెక్టర్ యాస్మిన్ భాషా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల మండల సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటన కారణంగానే ఇక్కడి నుండి బదిలీ అయినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

## అందులకు ప్రభుత్వం అండగా ఉంటాం

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

అందులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి సెంటర్‌లో నిర్వహించిన బ్రెయిలీ దినోత్సవం కార్యక్రమం ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకంలో గ్రౌండ్ చేసిన యూనిట్లకు లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.ఆసరా పెన్షన్,నైపుణ్యాలు పెంపొందించాడానికి ఇతరులతో పోటీపడి జీవించడానికి అనువైన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వ సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లాలో ఆర్థిక సహాయం,పునరావాసం అవసరం ఉన్న వ్యక్తులందరికి అందించడం కోసం వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న స్టాల్స్ ని ముఖ్యంగా కిరాణం షాపు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారాలు బ్యాంగిల్ స్టోర్స్,చెప్పుల దుకాణాల లాంటి దుకణాలు ఏర్పాటు చేసుకున్న వారికి గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు.లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3న పురస్కరించుకొని ఎన్నికల నియమావళి ఉన్నందున వారికి నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిడిపివోలు ఎల్లయ్య, సుచరిత, అల్వేఖ, అనందిని, డిహబ్ సిబ్బంది రోజా, సిబ్బంది పాల్గొన్నారు.



## రామగుండం ఎమ్మెల్యేకు అభినందన ఆశీర్వాదన సభ



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని మార్కండేయకాలనీ దుర్గానగర్‌లోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపిఎఫ్) గోదావరిఖని వారి ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు అభినందన, ఆశీర్వాద సభను గురువారం నిర్వహించారు. ఐపిఎఫ్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎం.ప్రకాష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై మాట్లాడారు. రామగుండం నియోజక వర్గంను మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా ఈ ప్రాంతంను అభివృద్ధి చేస్తానని, అదేవిధంగా క్రైస్తవులకు కావాల్సిన నూతన బరియల్ గ్రౌండ్, క్రైస్తవ భవన్, పాస్టర్ల గౌరవ వేతనం, క్రైస్తవుల సమస్యల విషయమై ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఐపిఎఫ్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, ఐపిఎఫ్ జనరల్ సెక్రటరీ పాస్టర్ జి.థామస్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ కే.లాజరస్, జాయింట్ సెక్రటరీ పాస్టర్ పి.ఇశ్రాయేలు, ట్రెజరర్ పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు, పాస్టర్లు నెల్సన్, గాబ్రియేల్, సమూయేల్, అభిషేక్ పాల్, జాన్ వెస్లీ తదితరులున్నారు.

## సమస్యలపై అధికారుల సంఘం వినతి



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్‌కు విన్నవిస్తూ సింగరేణి కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆర్జీ 1 అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్ అధికారులకు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. సిఐఎల్‌లో అధికారులకు మూడవసారి ఇచ్చినట్లు ల్యాప్ టాప్ కొనుగోలు కోసం 1.20లక్షలు చెల్లింపునకు యాజమాన్యం హామీ ఇచ్చినట్లుగా ఎన్నికల కోడ్‌తో అది ఆగినట్లు, రెండవసారి అధికారులకు మంజూరు చేయాలని, గతంలో యాజమాన్యం ఇచ్చినట్లు అధికారుల పిల్లలకు ఐఐటి, ఐఐఎం ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లింపు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సింగరేణి ఉద్యోగులందరికీ ఉచిత విద్యుత్, సాంకేతిక కారణంగా, అధికారులకు చెల్లింపు పెండింగ్‌లో ఉన్నందున పూర్తి స్థాయిలో వర్తింపజేయాలని తదితర సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిఎం బి.సైదులు, సిఎంఓఐ ఏరియా కార్యవర్గం అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ డేవిడ్, మధుకర్ తదితరులున్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జడ్పిటిసి నాగం కుమార్



చందుర్తి, ప్రభాతవార్త.

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిచందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అనివార్య కారణాల వలన దరఖాస్తులు ఇవ్వలేని వారు ఈ నెల 6లోపు గ్రామ పంచాయతీలో అందజేయవచ్చునని తెలిపారు. 95శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వారి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ నేతి కుంట జలపతి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఆర్ఐ రవి, పంచాయతీ కార్యదర్శి నరేష్, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, దూది శ్రీనివాస్ రెడ్డి, బొడిగె శేఖర్ తదితరులున్నారు.

## జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీలకు ఎంపికైన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఇటీవల గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థులు బండి సాత్విక్, ఎండి.ఇమ్రాన్‌లు అద్భుత ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణా రావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి, పాఠశాల పేరును, మన రాష్ట్ర ఖ్యాతిని పెంచాలని ఆశించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ, రజీయుద్దీన్, పిఈటిలు స్రవంతి, నవీన్ పాల్గొన్నారు.




# రాజన్న సిరిసిల్ల వార్త

## ఇచ్చినమాట నెరవేర్చడం కాంగ్రెస్ నైజం

ఆరు గ్యారెంటీలు పక్కా

లొంకకేసారం సర్పంచ్ ఎండి మంజూర్



రామగిరి-ప్రభాతవార్త

ప్రజల వద్దకు పాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం రూపకల్పన చేయడం హర్షించదగ్గ విషయం అని లొంకకేసారం సర్పంచ్ ఎండి మంజూర్ అన్నారు.మండలంలో అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటమేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటుందని అన్నారు.ప్రజాపాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి,రైతు భరోసా,గృహజ్యోతి,చేయూత,ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.గ్రామం లోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావల్సిన పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు.అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని,పథకాల అమలుపై దళారులు,ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవల్సిన అవసరం లేదన్నారు.ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేసిందని,మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు.పేద ప్రజలకు ఒక గొప్ప వరం లాంటి ఆరు గ్యారెంటీల మేనిఫెస్టోను రూపొందించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షల వెలువ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



కొత్త సంవత్సరం పురస్కరించుకుని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ సభ్యులు ఆది శ్రీనివాస్‌కు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పుష్పగుచ్ఛం అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం సమీకృత కార్యాలయంలో సేట్ చాంబర్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్ గౌతమి, ఖీమ్యానాయక్, జిల్లా అధికారులు పలువురు ప్రజాప్రతి నిధులు పుర ప్రముఖులు ప్రజలు పుష్పగుచ్ఛాం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ తో జిల్లా పురోగతి అభివృద్ధి పనులు, ప్రజాపాలన వార్డు సదస్సులు, గ్రామా సదస్సుల నిర్వహణ పై అదికారులతో చర్చించారు. ప్రజాపాలనలో వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా, చూడాలని అన్నారు.



# ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమం అందాలనేదే కాంగ్రెస్ సంకల్పం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమం అందాలనేదే కాంగ్రెస్ సంకల్పమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి, 46వ డివిజన్ కాకతీయ నగర్‌లలో ప్రజా పాలన వార్డు సభలను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై అభయ హస్తం ఆరు గ్యారెంటీల కోసం ప్రజల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పరిపాలన ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సభలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అభయహస్తం పథకం కింద గ్యారెంటీలను అమలు చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రతి హామీని నెరవేర్చే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, దీనికి తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఎవరైనా దళారులు లబ్ధిదారులతో పథకాలను అందే విధంగా ప్రలోభాలకు గురి చేసినట్లయితే వెంటనే తనకు గానీ, పోలీసులకు గానీ సమాచారం ఇచ్చినట్లయితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని, నిరుపేద ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య, సనా ఫక్రుద్దీన్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్, కొక్కెర శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ రాజిరెడ్డి, ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, యూత్‌కాంగ్రెస్ నజీముద్దీన్, కొత్తపల్లి సతీష్, రాజు, కుమార్, సంపత్ తదితరులున్నారు.

# స్వీయ నియంత్రణ చర్యలు పాటించండి



**- హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ**

**రామగిరి-ప్రభాతవార్త :** దేశంలో మళ్ళీ కరోన కేసులు పెరుగుతున్నాయి కాబట్టి అందరు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ అన్నారు. గురువారం అడ్రియాల లాంగ్‌వాల్ గని ఆవరణలో కోవిడ్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ దేశంలో మళ్ళీ కరోన కేసులు పెరుగుతున్నాయి కాబట్టి అందరకూడా స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, మాస్కులు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఎం కే. జనార్ధన్, సీనియర్ పర్సనల్ అధికారి ఎల్. రవిచంద్ర లతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెన్షనర్లను గౌరవించాలి

**- జిల్లా ట్రెజరీ అధికారి సిహెచ్ సోఫియా**



**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :** పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని జిల్లా ట్రెజరీ అధికారి సిహెచ్ సోఫియా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కాంప్లెక్స్‌లోని జిల్లా ట్రెజరీ అధికారి చాంబర్‌లో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్లు, డైరీలను జిల్లా ట్రెజరీ అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోఫియా మాట్లాడుతూ 30 ఏండ్లకు పైగా ప్రజలకు, ప్రభుత్వంకు అహర్నిశలు సేవలు అందిస్తూ, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు పెన్షనర్స్ ఇంటింటికి తిరుగుతూ వారి లైఫ్ సర్టిఫికెట్ వివరాలను ట్రెజరీ శాఖకు పంపడాన్ని అభినందించారు. పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ కోసం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. టీ ఉద్యోగుల జెఏసి అనుబంధ అసోసియేషన్‌గా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘంగా తమ రాష్ట్ర అసోసియేషన్ వినతి మేరకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్‌రాజ నర్సింహ త్వరలో జిల్లా కేంద్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, జర్నలిస్టులకు నగదు రహిత వైద్య సేవల కోసం వెల్‌నెస్ సెంటర్స్ లేని జిల్లాల్లో వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటుకు, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సౌకర్యం కోసం హామీ ఇవ్వడం పట్ల మంత్రికి జగిత్యాల జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు పెన్షనర్లకు అసోసియేషన్ 2024 క్యాలెండర్లను, డైరీలను అందజేశారు. జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మధు, సబ్ ట్రెజరీ అధికారి గణేష్, సహాయకులు రవి, జిల్లా పెన్షనర్స్ కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. అశోక్‌రావు, ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, ప్రకాష్‌రావు, ఎండి ఎక్బాల్, యాకూబ్ హుస్సేన్, నారాయణ, సయ్యద్ యూసుఫ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్‌మోహన్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కె. గంగారెడ్డి, కార్యదర్శి రాజ్‌మోహన్, జిల్లా, డివిజన్, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేటలో కేంద్ర బృందం పర్యటన

**- చెరువు పనులను పరిశీలించిన బృందం**



**కోనరావుపేట ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో కేంద్రం బృందం గురువారం పర్యటించింది. ఉపాధి హామీ పథకం అమృత్ సరోవర్‌లో భాగంగా గ్రామంలోని కేశవరావు చెరువు పనులను జలశక్తి అభియాన్ కేంద్ర బృందం పరిశీలించింది. చెరువులో జరిగిన పనుల మేజర్‌మెంట్‌ను పరిశీలించారు. పనుల నిర్వహణ పై బృందం అధికారి గణేష్‌కుమార్ భన్వార్‌లాల్‌లు సంతృప్తి వ్యక్తం చేశారు. బృందం సభ్యులు లక్ష్మినారాయణ, దామోదర్, సర్పంచ్ మంతెన సంతోష్, డీఆర్డీవో నక్క శ్రీనివాస్, అడిషనల్ డీఆర్డీవపోఓ మధన్ మోహన్, ఎంపీడీవో రామకృష్ణ, అడిషనల్ పీడీ రవికుమార్, ఏపీవో శ్రీనివాస్, సీసీ శోభరాణి, టీఏ, కార్యదర్శులు ఉన్నారు.

# ప్రజాపాలనతోనే ప్రజా సంక్షేమం

**- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**




**శంకరపట్నం, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంతోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలు అవుతాయని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని మక్త, ముత్తారం, రాజాపూర్, మెట్‌పల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు అతి త్వరలోనే నెరవేర్చడం ఖాయమని అన్నారు. అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు ఫారం పూర్తి చేసి సంబంధిత జిరాక్స్ పత్రాలను జతపరిచి అధికారులకు అందజేసి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నల్ల శ్రీవాణి, తహశీల్దార్ అనుపమ రావు, ఎంపివో కాజా బసుద్దీన్, వ్యవసాయ అధికారి రాచకొండ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ కుమారస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మొగిలయ్య, ఆయా గ్రామ సర్పంచులు వసంత, రేణుక, సుమ్మ, సరోజన, మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, బిసి సెల్ అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ఒడెలు, ఆయా గ్రామాల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కళ సాకారం కావాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలిసిందే

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**- మెడికల్ కాలేజీ విద్యార్థులతో ఎమ్మెల్యే మాటామంతి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తల్లిదండ్రుల కళ సాకారం కావాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాల్సిందేనని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రభుత్వ సింగరేణి వైద్య కళాశాలలో కళాశాల సంచాలకులు మ బిందు ఆహ్వానం మేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, మెడికల్ కాలేజ్ విద్యార్థులతో ఎమ్మెల్యే మాటామంతి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రమశిక్షణతో, ఏకాగ్రతతో తమ బాధ్యతగా విద్యను అభ్యసించడం ద్వారా తల్లిదండ్రుల కల సాకారం అవుతుందని, ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించవద్దని, ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూనే ఉండాలని, జ్ఞానం అనేది ఎంత నేర్చుకున్న ఇంకా మిగిలే ఉంటుందని, ఎప్పటికప్పుడు కొత్త విషయాల పట్ల విజ్ఞానం పట్ల మక్కు పెంచుకోవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలను జరిపారు. అలాగేప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉన్న పేషంట్లను పరామర్శించి, వారి బాగోగులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడి పేషంట్లకు నాణ్యమైన వైద్యం అందజేయాలని, పేషంట్ల పట్ల చులకన భావంతో మెదలరాదని, ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఆయా విభాగాల అధ్యక్షులు, విద్యార్థులు, వైద్య అధ్యాపకులు, మెడికల్ కాలేజీ సిబ్బంది, ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# ఆటోనగర్ ఇండ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్**


**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆటో నగర్, హౌసింగ్ సొసైటీ కార్మికుల ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆటో నగర్, హౌసింగ్ సొసైటీ కార్మికులకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హామీ ఇచ్చారు. గురువారం ఉదయం జమ్మికుంట పట్టణంలోని ఆటో నగర్, హౌసింగ్ సొసైటీని సందర్శించి కార్మికుల ఇండ్ల సమస్యలు వారిని అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడి ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని, రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల కొరకు నిరుపేద లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణస్వామి, వెంకన్న తో పాటు కార్మికులు స్వాగతం పలికారు. 2006 సంవత్సరంలో అప్పటి 2006 సంవత్సరంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నిరుపేదలైన కార్మికులకు ఆటో నగర్ వెల్ఫేర్ సొసైటీ పేరు మీద 360 మంది ఎంపిక చేసి పట్టాలిచ్చారని ఆయనకు కార్మికులు తెలిపారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ పేరు మీద లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్నారని తెలిపారు. ఆర్థిక స్థోమత లేక కార్మికులు మధ్యలోనే గృహాలు నిలిపివేశారని, ప్రస్తుతం మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి మళ్ళీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు లబ్ధిదారులను ఆదుకోవాలని కార్మికులు కోరారు. ఇండ్ల నిర్మాణం కోసం మంత్రుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండి. సలీం తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# ఎంపీ బండి సంజయ్ రూ.9వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారు

**- బీఆర్ఎస్ నేతలే సునీల్‌రావు అవినీతిపై ఆరోపణలు చేస్తున్నారు**
**- బోయినపల్లి ప్రవీన్‌రావు**

**కరీంనగర్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని, ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన ఆ పార్టీ నేతల తీరు మారడం లేదని మేయర్ సునీల్‌రావు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. గురువారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ .. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఎన్నికల్లో బండి సంజయ్‌ను ఎదుర్కోవడానికి పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయని, మేయర్ సునీల్‌రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి గురించి తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు. రూ.9వేల కోట్ల నిధులతో పార్లమెంట్ సమగ్ర అభివృద్ధి కోసం ఎంపీ బండి సంజయ్‌కుమార్ కృషి చేశారని, వాటి వివరాలు కావాలంటే సునీల్‌రావుకు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను నేరుగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ కరీంనగర్‌లో ఓ వర్గ ఓటర్లతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ప్రజలు బండి సంజయ్ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని, అందుకే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 89వేలపై చిలుకు ఓట్లు వేశారన్నారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీకి స్పష్టమైన ఓటర్లు ఉన్నారని, ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై విశ్వాసంతో ఉన్నారని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా మరోసారి బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలనే కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై మరోసారి కాషాయజెండా ఎగురవేసి తీరుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సునీల్‌రావు ముందు తన వైపు వస్తున్న అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతర్గత కొమ్ములాటలతో బీఆర్ఎస్ పార్టీలోని సొంత పార్టీ నేతలే సునీల్‌రావుపై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు.



సునీల్‌రావు ముందు తన ఇల్లు చక్కదిద్దుకుని బీజేపీ గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు విమర్శలే పనిగా పెట్టుకున్నారని, బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి చేయడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఎంపీ బండి సంజయ్‌కుమార్ పనితీరుపై అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన ఉందని, వాస్తవాలు ఏంటో ప్రజలందరూ అర్ధం చేసుకునే పరిస్థితిలో ఉన్నారని, మేయర్ సునీల్‌రావు అనవసరంగా నోరు జారితే అవాస్తవాలను మాట్లాడితే ప్రజల్లో మరింత చులకన అవుతారని ఆయన అన్నారు.

# ఫ్రూటోహోలిక్ అంకుర సంస్థకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థినిలు

**కరీంనగర్, ప్రభాతవార్త :** హైద్రాబాద్‌కు చెందిన క్రెడ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన అంకుర సంస్థ ఫ్రూటోహోలిక్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజీ కళాశాలకు చెందిన బీఎస్సీ(ఫుడ్‌సైన్స్) తృతీయ సంవత్సరం విద్యార్థినులు కుమారి, పీ.అక్షయ, ఇ.తనుజ, బీ.అఖిల ఉద్యోగం సాధించారు. ఈ నెల జనవరి 3న ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్నట్లు కళాశాల కరస్పాండెంట్ వీ.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఫుడ్ సైన్స్ రంగంలో విస్తరిస్తున్న అవకాశాలను తృతీయ సంవత్సరం నుండే తమ కళాశాల విద్యార్థినులు ఇంటర్న్‌షిప్‌లతో పాటుగా అవే కంపెనీలతో ఉద్యోగాలను సాధిస్తున్నట్లుగా, దానికి సంబంధించిన శిక్షణ నైపుణ్యాలను ప్రత్యేక శిక్షణల ద్వారా నిర్వహించడం వలన ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ జీ.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ టీపీవో డా.బీ.విజయలక్ష్మి, జీ.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకబృందం పాల్గొన్నారు.



# అధికారుల సమక్షంలో ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ ముగిసింది

**- ఇంకా గ్రామపంచాయితీల్లో 6వ తేదీ వరకు ధరఖాస్తులు ఇవ్వవచ్చు**
**- ఉల్లంపల్లిలో మధ్యాహ్నం ఒంటి వరకే ధరఖాస్తుల స్వీకరణపై ప్రశ్నించిన గ్రామస్థులు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారంటీల హామిలుకై ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ గత నెల 28వ తేదీ నుండి గ్రామాల్లో అధికారుల సమక్షంలో గ్రామ సభల ద్వారా జనవరి 4వ తేదీ వరకు సాగింది. 4వ తేదీలోగా ఇంకా ప్రజాపాలన ధరఖాస్తులు ఇవ్వని చిగురుమామిడి మండల లబ్దిదారులు ఎవరైనా ఉన్నట్లు అయితే, ఇదే నెల 6వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో అందజేయటానికి అధికారులు మరో అవకాశం ఇచ్చారు. కావున సంబంధిత గ్రామాల ప్రజలు మరోసారి అవకాశం వినియోగించుకోవాలని కోరుతున్నారు. గురువారం రోజున సుందరగిరి, ఉల్లంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన సాగింది. ఉల్లంపల్లి గ్రామస్థులు మాట్లాడుతూ మధ్యాహ్నం ఒంటి గంట వరకే ధరఖాస్తులు తీసుకున్నారని తరువాత సమావేశం ముగిసినట్లుగా అధికారులు వెళ్ళిపోయారని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట తరువాత ఇతర ప్రాంతాల నుండి ధరఖాస్తులు ఇవ్వటానికి స్వంత గ్రామానికి వచ్చిన వారి ధరఖాస్తులు తీసుకునే వారు అందుబాటులో లేకపోవడంతో అసహనానికి లోనయ్యారు. ఇక సుందరగిరి గ్రామసభలో గత ప్రభుత్వం పరిపాలనపై జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడిన మాటలకు సభలో కొంత సేపు గందరగోళ వాతావరణం నెలకొనడంతో పోలీసుల రంగ ప్రవేశంతో వివాదం సద్దుమణిగింది. ప్రజలందరు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ది పొందాలని, 6వ తేదీలోగా మిగిలిన వారందరూ ధరఖాస్తులు గ్రామపంచాయితీ




కార్యాలయాల్లో ఇవ్వవచ్చని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నథానియల్, తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఎంపీఓ శ్రవణకుమార్, ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్, సర్పంచ్‌లు శ్రీమూర్తి రమేష్, చెప్యాల మమత-శ్రీనివాస్, ఎంపిటీసీలు మెడబోయిన తిరుపతి, రాగుల రమేష్, ఉపసర్పంచ్‌లు జంగ శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శులు శ్రీకాంత్, రాజేశ్వర్‌రావ్, రేణుక వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఉల్లంపల్లిలో ధరఖాస్తుల స్వీకరణ సమయం మధ్యాహ్నం ఒంటి గంట వరకే అని అధికారులు తెలిపారు. కానీ ఇట్టి సమావేశ సమయం గురించి తమకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని గ్రామస్థులు వాపోతున్నారు.



## జిల్లా కలెక్టర్‌ను
# కలిసిన మున్సిపల్ కమీషనర్

**కోరుట్ల, ప్రభాతవార్త:** 2024ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జిల్లా అదనపు కలెక్టర్ దివాకర్‌లను జిల్లాలోని 5మున్సిపాలిటీల కమీషనర్ మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్‌న, రాయికల్ కమీషనర్ సంతోష్, ధర్మపురి కమీషనర్ రమేష్, మెట్‌పల్లి కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# వైద్యుడి సహకారంతో దేవాలయ నిర్మాణం

**- ఆలయాన్ని ప్రారంభించిన ధర్మపురి జడ్జి**



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి క్షేత్రంలోని ఓ వైద్యుడు సహకారంతో సుమారు రూ.5.5 లక్షల వ్యయంతో నిర్మించిన కాలభైరవ ఆలయాన్ని గురువారం స్థానిక జడ్జి శ్యాంప్రసాద్ ప్రారంభించారు.వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి క్షేత్రంలోని ఇసుక స్థంభం వద్ద కొన్ని దశాబ్దాలుగా కాలబైరవుడి విగ్రహం ఉన్నప్పటికీ భక్తుల ఆదరణ లభించలేదు. మంచిర్యాలలో స్థిరపడిన ధర్మపురికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు గోలి పూర్ణచందర్ తన తండ్రి గోలి రాంకిషన్ సూచన మేరకు దేవాలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు.దేవాలయ నిర్మాణం కోసం అవసరమయ్యే రూ.5.5 లక్షలు విరాళంగా అందించడానికి ముందుకు రావడంతో,కొన్ని నెలల క్రితం స్థానిక లక్ష్మినరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న ఆధ్వర్యంలో దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించగా కొద్ది రోజుల క్రితం పూర్తయ్యాయి.నూతనంగా నిర్మించిన కాలబైరవుడి దేవాలయాన్ని ధర్మపురి జడ్జి శ్యాంప్రసాద్ వైద్యుడి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా దేవాలయం నిర్మాణానికి ముందుకు వచ్చిన డా.గోలి పూర్ణచందర్,శ్రీలత దంపతులను వారి కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు.కార్యక్రమంలో వేద పండితులు పాలెపు బద్రీనాథ్‌శర్మ, పాలెపు ప్రవీణ్‌శర్మ,దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మ,లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎంపి 17 స్థానాలు
# గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తాం

**- కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ధనాన్ని దోచుకున్నారు.**
**- 10 ఏళ్లలో గ్రామాల్లో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదు - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపి స్థానాలు గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాలు అయిన దళితులను మోసం చేసింది కెసిఆర్,3 ఎకరాలు భూమి ఏమైందని, ఎస్టీ రిజర్వేషన్లు,రాష్ట్ర పరిధిలో ఉన్న అంశంలో



ఇందిరాసహానీ కేసు అని 8 సంవత్సరాలు కాలయాపన చేశారని అన్నారు.గ్రామీణా ప్రాంతాల్లో ఎక్కడా కూడా డబుల్ బెడ్ రూం ఇల్లులు ఇచ్చిన దాఖాలు లేవని అన్నారు.టిఆర్ఎస్ నుండి తెలంగాణ ఎప్పుడు అయితే తొలగించారో అప్పుడే తెలంగాణ అనే పదాన్ని ఉచ్చరించే హక్కు కోల్పోయారన్నారు.అత్యాశతో బిఆర్ఎస్ పెట్టాడని,కెసిఆర్ బాధ్యతలు తీసుకోని మొదటి నెలలోనే నిలేరు విద్యుత్ ప్రాజెక్టు,ఎపికి అప్పచెప్పారని,భద్రాద్రిలో 7 మండలాలు ఎపి ఇచ్చింది కెసిఆర్ అని అన్నారు.బిజెపి కేంద్రంలో తెచ్చిన ప్రతి చట్టానికి మద్దతు ఇచ్చారని అన్నారు.కెసిఆర్ కమిషన్ వల్లే తెలంగాణ లక్ష కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.కవితని ఏ విధంగా కాపాడారో కెసిఆర్ కూడా అలానే కాపాడుదాం అనుకుంటున్నావా కిషన్‌రెడ్డి, జ్యూడిషరీ ఎంక్వయిరీ పారదర్శకంగా జరుగుతుందని అన్నారు.17 సీట్లు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ముందు మీ సీటు చూసుకోవాలని పేర్కొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## దరఖాస్తుదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి..

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్



**వీణవంక, ప్రభాత వార్త:** ప్రజాపాలనలో దరఖాస్తుదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి, నర్సింహులపల్లి, మల్లన్నపల్లి, మల్లారెడ్డిపల్లిలో మండల తహశీల్దార్ తిరుమల రావు, ఎంపిడివో శ్రీనివాస్ ల సారథ్యంలో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమాలు జరుగగా మల్లారెడ్డిపల్లి, నర్సింహులపల్లిలోని ప్రజా పాలనను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అభయహస్తం దరఖాస్తులను పరిశీలించి స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రజాపాలన నిరంతర ప్రక్రియ అని, మీకు మీ గ్రామంలో జరిగిన రోజు వీలు కానట్లయితే మరుసటి దినాలలో మీ గ్రామపంచాయతీలలో కార్యదర్శులకు అందజేయవచ్చునన్నారు. ప్రజలంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు సంజీవ రెడ్డి, బండ సుజాత కిషన్ రెడ్డి, బొబ్బల విజయ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, ఎంపిటిసిలు రజిత పుల్లారెడ్డి, కాంగ్రెస్ నేతలు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వీరయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, సంది సురేందర్ రెడ్డి, రాసపల్లి సంపత్, రావణవేన కుమార్ తోపాటు పాల్గొన్నారు.

## అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి..

### తహశీల్దార్ మాధవి

**కమలాపూర్, ప్రభాతవార్త:**


రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంను అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ మాధవి తెలిపారు. కమలాపూర్ మండలంలోని గూడూరు, శనిగరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో అభయహస్తం ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా గూడూరులో తహశీల్దార్ మాధవి, సర్పంచ్ అంకతి సాంబయ్యతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. శనిగరంలో ఎంపిడివో బాబు, ఎంపివో విమల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ.... ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐదు గ్యారంటీలు 21 సంవత్సరం నుండి 45 సంవత్సరాల వయసు గల గృహిణీలు మహాలక్ష్మి పథకానికి అర్హులన్నారు. ఇల్లు లేని నిరుపేదలు, ఇల్లు శిథిలావస్థలో ఉన్నావారు ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి



వరకు గూడూరు గ్రామంలో దాదాపు 1100 దరఖాస్తుల వరకు స్వీకరించామని, మిగతా ప్రజలు ఎవరు ఉన్నా కూడా ఆరో తారీకు వరకు దరఖాస్తులను పూర్తి చేసి గ్రామపంచాయతీ నందు ఇవ్వగలరని సర్పంచ్ అంకతి సాంబయ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, ఎంపివో విమల, సర్పంచ్ అంకతి సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, అగ్రికల్చర్ ఏఈ లక్ష్మారెడ్డి, ఏఈవో రాజు, ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ ను ఆశ్రయించిన బాధితుడు బొడికెల సమ్మయ్య

### సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణానికి చెందిన బొడికెల సమ్మయ్య ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసి ఆఫ్ ఇండియా లో 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుని అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ హోదాలో పనిచేస్తున్నాడు. ఎల్ఐసి ఏజెంట్ల సేవలో పాలసీదారుల సేవలో నిస్వార్ధమైన సేవలను అందిస్తూ ఎంతో పేరు తెచ్చుకున్నాడు. గత సంవత్సరం జూలై, ఆగస్టు నెలలో కొంత మంది చేసిన కుట్రల వల్ల పోలీసు కేసులలో ఇరుక్కున్నాడు. అతనికి విరోదులుగా ఉన్నవారు 30 సంవత్సరాల నుండి నివసిస్తున్న ఇల్లును, కొత్త ఇల్లు కోసం నిర్మించుకున్నా 16 పిల్లర్స్ ను జెసిబి తో కూల్చివేశారు. బాధితుడు సమ్మయ్య ను ఉద్యోగం నుండి అన్యాయంగా సస్పెండ్ చేయించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా దర్బార్ ను బాధితుడు సమ్మయ్య ఆశ్రయించాడు. అధిష్టానం ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ జమ్మికుంట పోలీసులు నమోదు చేసిన పోలీస్ కేసులపై పునర్విచారణ జరపాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరడంతో హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పునర్విచారణ జరిపించారు. రెవెన్యూ రికార్డులు, బాధితుడి ప్రత్యర్ధి రెవెన్యూ రికార్డులను పరిశీలించగా ప్రత్యర్ధి వద్ద ఉన్న పత్రాలు ఫోర్జరీ అని నిర్ధారించినట్లు సమ్మయ్య తెలిపారు. తను ఏ తప్పు చేయనప్పటికి తనపై అకారణంగా పెట్టిన కేసులను రద్దు చేయించడంతో పాటు సంస్థ ఉన్నతాధికారులతో మాట్లాడి తాను తిరిగి ఉద్యోగంలో చేరేందుకు ప్రత్యేక దృష్టి సారించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకు జీవితాంతం రుణపడి ఉంటానని బాధితుడు సమ్మయ్య తెలిపారు. ఫోర్జరీ పత్రాలు చూపెట్టి అవే నిజమైన పత్రాలు అని అధికారులను నమ్మించిన వారిపై పోలీసులు చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. తాను కష్టాల్లో ఉన్న సమయంలో మనో ధైర్యాన్ని ఇచ్చి అండగా నిలిచిన ఎల్ఐసి ఏజెంట్ మిత్రులకు, శ్రేయాభిలాషులకు, ఉద్యోగులకు, పాత్రికేయులకు, అంబేద్కర్ సంఘం నాయకులకు బాధితుడు సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెండవ విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి..

### జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

హుజురాబాద్ నియోజకవర్గంలో మాజీ సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఎంతో దోహదపడిందని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..... 2 వ విడత దళిత బంధును ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, దళితులు ఆర్ధికంగా ఎదగడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ నియోజకవర్గంలోని దళితులకు వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2వ విడత కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అధికారులు ఇప్పటికే పలు రకాల ఇంక్వైర్లు చేశారని, వెంటనే 2వ విడత దళిత బంధు నిధులు విడుదల చేసి దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు.

## సభాస్థలాన్ని పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

### –ఈనెల 9న కొండపల్కలలో సంకల్పయాత్ర

మానకొండూర్, ప్రభాతవార్త : బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వికాసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ఈనెల 9న మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో నిర్వహించే సంకల్ప యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్, ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహన్ రానున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం సభ స్థలాన్ని గంగాడి కృష్ణారెడ్డితో పాటు గ్రామసర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి పరిశీలించారు. సంకల్పయాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్కల గుర్రాల వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూలం కిరణ్‌గౌడ్, గ్రామ సెక్రటరీ, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట పట్టణంలో అయోధ్య రాములోరి అక్షింతలు వితరణ..



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో శివాలయం టెంపుల్ లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులో ఇంటింటికి రామజన్మ భూమి అక్షింతలు పంపిణీ చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను రాములోరి కరపత్రాలను ప్రత్యేక పూజలు నిర్వహించి రాముని ఫోటోని ప్రతి ఇంట్లోకి తీసుకెళ్ళడం జరిగిందని తెలిపారు. అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ ఈనెల 1 నుండి 15 వరకు అక్షింతలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 22న అయోధ్యలో శ్రీ బాల రాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సమయంలో ప్రతి ఇంట్లో దీపావళి పండుగలా జరుపుకుని సాయంత్రం సూర్యుడు అస్తమించిన తర్వాత ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, గర్రెపల్లి నిరూపా రాణి, కొండే నగేష్, యాంసాని సమ్మయ్య, కూన మల్లేష్, కురుమిళ్ళ అశోక్, కంకణాల రమారెడ్డి, ఎక్కటి రఘువత్తం రెడ్డి, ఆవాల రాజారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ పరామర్శ..



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో ఇటీవల అదే గ్రామానికి చెందిన మ్యాక శ్రీనివాస్, మూగల బుచ్చిరెడ్డిలు మృతి చెందగా గురువారం తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆయా గ్రామాలకు చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు మ్యాక వీరయ్య, కాంగ్రెస్ నేతలు నల్ల కొండాల్ రెడ్డి, నల్ల లక్ష్మారెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

### –మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త : మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని తూర్పు దర్వాజ వద్ద పోలీస్‌ల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## కన్నుల పండుగగా లక్ష్మి నర్సింహ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయంబు శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా యజ్ఞ హోమాలు నిర్వహించారు. శ్రీ లక్ష్మినర్సింహ స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు మయూరగిరి పీఠాధిపతులు జ్యోతిష్య వాస్తు ఆగమన శాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య గురువారం 9గంటలకు గోపూజ, శాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, చతుస్థానార్చన, మూల మూర్తులకు నవ కలశ స్నాపనము, నిత్య హోమాలు, నిత్య పూర్ణాహుతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రోజు కూడా ప్రతిష్ట కార్యక్రమాలు జరుగతాయని, ఇందులో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్క నెరవేరుస్తుంది

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా దశలవారీగా నెరవేరుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 11, 12వ వార్డు పరిధిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన్న పాల్గొని పలు దరఖాస్తులను స్వీకరించి, అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు, రెండు గ్యారెంటీలను అమలు చేశామని, అయిదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, దానిని కూడా అమలు చేస్తామని, అలాగే క్రొత్త రేషన్ కార్డులను ఖచ్చితంగా ఇస్తామని అన్నారు. నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, సర్పంచ్‌లు, పూసాల మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, సుల్తానాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కౌన్సిలర్లు దున్నపోతుల రాజయ్య, తిరుపతి, ప్రభుత్వ అధికారులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలంలోని పద్మ నగర్, పాపయ్య పల్లె, ఒగులాపూర్, రాళ్లపేట గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో జడ్పిటిసి మంజూల పాల్గొని ప్రజల నుంచి 6 గ్యారెంటీ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు లేకున్న దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పోచయ్య, రేవతి, పరుశ రాములు, నరసయ్య, ఎంపిటిసి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, మహిళా మండల అధ్యక్షురాలు ధర్మారెడ్డి, హారిక రెడ్డి, గుగ్గిల్ల శ్రీకాంత్ గౌడ్, కొత్త రవీందర్, కటకం రాజు, పరుశ రాములు, వెంకట్ రెడ్డి, గుగ్గిళ్ల భరత్ గౌడ్, ఆరేపల్లి బాలు, అల్వాల లచ్చయ్య, గణాధి కిషన్, కందుకూరి బలరాం, సిపిఐ నాయకుల సోమ నాగరాజు, సాయి, ఆర్‌ఏ మధు తదితరులున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు భాస్కర్



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.
తంగళ్ళపల్లి మండలం చింతలపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు చీమల శ్రీకాంత్ యాదవ్ వివాహానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, జిల్లా యాదవ సంఘం నేతలు కొనరావుపేట మండలం ధర్మారంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొత్త జంటకు యాదవ సంఘం నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జెగాని మల్లేశం యాదవ్, యాదవ సంఘం నాయకులు వీరవేణి మల్లేశం యాదవ్, బొబ్బల మల్లేశం యాదవ్, ఎలుక వెంకన్న యాదవ్, గోల్ల ఐలయ్య యాదవ్, ఆత్మకూరి చంటి యాదవ్, జడల శ్రీనివాస్ యాదవ్, బండి దేవేందర్ యాదవ్, మోతే మహేష్ యాదవ్, అంబటి సంతోష్ యాదవ్, రాజలింగం యాదవ్, కేశవేని శ్రీనివాస్ యాదవ్, నక్క శ్రీకాంత్ యాదవ్‌లతోపాటు యాదవ సంఘం నాయకులు తదితరులున్నారు.

## సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

చందుర్తి, ప్రభాతవార్త.
సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చందుర్తి, రుద్రంగి సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని వంద రోజుల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం సమోసా, టీ, స్నాక్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో మోహినికుంట బృందం



ముస్తాబాద్, ప్రభాతవార్త.
ముస్తాబాద్ మండలంలోని మోహినికుంట గ్రామ బృందం ఈశాన్య రాష్ట్రాల పర్యటన కొనసాగుతుంది. ఇందులో భాగంగా త్రిపురం రాష్ట్రం చేరుకున్న బృందం రాజధాని అగర్తలలో రాజ్ భవన్‌లో గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి ఆతిథ్యం స్వీకరించారు. తెలంగాణలోని సూర్యాపేట చెందిన ఇంద్రసేనా రెడ్డి తెలంగాణ నుంచి వచ్చిన మోహినికుంట బృందాన్ని ప్రేమగా పలకరించి, వారి గ్రామ విశేషాలు, వారి యాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. త్రిపుర పర్యటనలో ఏదైనా సహాయం కావాలంటే తెలియజేయాలని అన్నారు. గవర్నర్‌ను ఈ సందర్భంగా మోహినికుంట బృందం సత్కరించింది. ఈ బృందంలో మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు, పోతుగల్ ప్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్, గ్రామ పెద్దలు గోవర్ధన్ రావు, కడమంచి కనకయ్య, నారాయణోజు సతీష్, రాజం, రాజేష్, దేవయ్య, పానాటి శ్రీనివాస్, రాజం, భూమరాజు, రాజు తదితరులున్నారు.

## గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశ పరీక్షకు జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పబడిన ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షకు హాజరు అవడానికి గాను జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా మహాత్మ జ్యోతి బా పూలే తెలంగాణ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి ఎం.గౌతం రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర సమాచారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 1800 425 45678 నందు లేదా ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న సంబంధిత ప్రధాన ఆచార్యులను సంప్రదించాలని, ప్రాస్పెక్టస్ కోసం వెబ్‌సైట్‌లను చూడాలని ఆయన సూచించారు.

## నల్లగొండ లక్ష్మినరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకుడు

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ విజయం సాధించగా, చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుమ్మరి ఆశయ్య నల్లగొండ లక్ష్మినర్సింహ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆశయ్య ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిస్తే తలనీలాలు సమర్పిస్తామని స్వామివారికి మొక్కాడు. ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ విజయం సాధించగా, బుధవారం నల్లగొండ లక్ష్మి నర్సింహ స్వామికి తలనీలాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాల అకాంక్షలు నెరవేరుతాయి

## ఆరు గ్యారంటీలు పక్కా అమలు... ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సబ్బండ వర్గాల ప్రజల అకాంక్షలు నేరవేరుతాయని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం దరఖాస్తుల స్వీకరణకు ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళల కళ్లల్లో సంతోషాన్ని చూడటానికి ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించడంతో పాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకంచేయడం హర్షనియమన్నారు. మిగిలిన నాలుగు గ్యారంటీలను అమలు చేసేందుకే దరఖాస్తుల స్వీకరణ ప్రభుత్వం చెపట్టిందని అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు తప్పకుండా అందుతాయని అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీలత, ఎంపిడిఒ స్వరూప, ఎంపిఒ రాజగోపాల్‌రెడ్డి, పంచాయితి రాజ్ ఎఇ విజయసారథి, ఆర్ఐ త్రిపాల్ సింగ్, ఎపిఎం నర్మద వార్డు సభ్యులు కదారి వీరయ్య, కట్టెకొల పోచమల్లు, గన్ను జైపాల్ రెడ్డి, సాంబయ్యపల్లి సర్పంచ్ డా. రామకృష్ణ, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భక్తు కుమార్, గంగాదర్, సంతోష్ రెడ్డి, చుప్ప శ్రీనివాస్, కట్టెకొల శ్రీనివాస్, గోల్లె సంపత్, జాడి రాజు, లింగంపల్లి శంకర్, లింగంపల్లి దేవదాస్, పెరుక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

# ఇంటింటికి శ్రీరామ స్తోత్రం హనుమాన్ చాలిసా పారాయణం



**చొప్పదండి ప్రభాతవార్త:**
ఆయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఆద్వర్యంలో నిర్మితమైన అయోధ్య రామ మందిరం జనవరి 22న ప్రాణ ప్రతిష్టకు సిద్ధం అవ్వడంతో ఎలాంటి ఆటంకాలు జరగవద్దనే సంకల్పంతో ఇంటింటికి శ్రీరామ స్తోత్రం, హనుమాన్ చాలిసా పారాయణం చేసేందుకు చొప్పదండి పట్టణంలోని సాయిమహిళా సేవా సమితి బృందం ప్రధాన సభ్యులు దండె లావణ్య, కటుకం రమాదేవి, దూస లావణ్య లు శ్రీకారం చుట్టారు. ఇందులో బాగంగా జనవరి 2 వతేది నుండి 22 వరకు ప్రాణప్రతిష్ట వరకు ప్రతి ఇంట్లో శ్రీరామ స్తోత్రం హనుమాన్ చాలిసా పారాయణం చేస్తున్నారు. చివరి రోజున సాయిబాబా మందిరంలో ఎల్ఇడి స్క్రీన్‌తో ప్రత్యేక్ష ప్రసారం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేస్తున్నందుకు సేవా సమితి సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో దండె లింగయ్య, దూస రాము, డోలి రాజయ్య, ఎలిగేటి సుధాకర్, కొల్లూరి ఆనందం, కటకం మల్లికార్జున్, సాయిబాబా ఆలయ కమిటి అభినందించారు.

# అయ్యప్ప ఆలయంలో ఎంపి బండి సంజయ్ ప్రత్యేక పూజలు



**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, మణికంత ఆలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్బంగా కమిటి సభ్యులు అయ్యప్ప స్వాములు ఆయన ఘనంగా స్వాగతం పలకి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, గురుస్వాములు గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, సింహచలం హరికృష్ణ, బొడిగె వెంకన్న, ఎన్నం మునిందర్, ఉసికే రాజశేఖర్ రెడ్డి, మునిగాల సుధాకర్ గౌడ్, ఎలిగేటి రాములు, కట్ట సత్యం, బత్తిని ప్రశాంత్, పోతు రాజు, బైరగోని కిట్టుగౌడ్, గుర్రం సమర్ రెడ్డి, కటుకం శశంక్, కొత్తూరి శంకర్, నాయకులు బత్తుల లక్ష్మినారాయణ, జక్కుల శంకర్, చిల్ల శ్రావణ్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, చల్లా అనూష్, తాటికొండ కుమార్, మొగిలి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపుకు సర్వే



**చొప్పదండి ప్రభాతవార్త:**
ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాల సిబ్బంది ప్రత్యేక సర్వే కోసం పిల్లలను గుర్తించేందుకు సర్వేను చేస్తుంది. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం విద్యబోధించే ప్రత్యేక ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ కట్టెకొల పద్మలు పలు పాఠశాలలు తిరుగుతూ సర్వేను నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం సర్వేను నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, రమేష్‌లను వివరాలను అడిగి వారు తెల్సుకున్నారు. మండలంలోని అన్ని పాఠశాలలతోపాటు అంగన్‌వాడి కేంద్రాలలో కూడా సర్వే నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సర్వే ఈనెల 11 వరకు నిర్వహిస్తారని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ తెలిపారు.

# పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఇప్పటికే బారీగా పెంచిన వడ్డీ రేట్లు...!

## కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమోహన్



**రామడుగు ప్రభాతవార్త:**
తపాల శాఖలోని పలు పథకాల వడ్డీ రేట్లను బారీగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఈ పెంచిన వడ్డీ రేట్లు వచ్చే మార్చి 31 వరకు వర్తిస్తాయని కరీంనగర్ నార్త్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ పి. చంద్రమోహన్ తెలిపారు. కొత్త వడ్డీ రేట్లతో తపాల శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం రామడుగు సబ్ పోస్టాఫీస్‌లో మేళా ఏర్పాటు చేశారు. ఈ మేళాకు ముఖ్య అథితిగా హజరైన చంద్రమోహన్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమయ్యే తపాల శాఖ ప్రజలకు మరింత ఆర్థిక చేయూతనిచ్చేందుకు పలు పథకాల వడ్డీ రేట్లను పెంచిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పూర్తి వివరాల కోసం అందుబాటులో ఉన్న పోస్టాఫీసులలో సంప్రదించాలని చంద్రమోహన్ కోరారు. అనంతరం బోయినిపల్లి, కొత్తపల్లి, మానకొండూర్, సబ్‌పోస్టాఫీసులలో జరిగిన మేళాలలో కూడా చంద్రమోహన్‌హజరై పోస్టల్ పథకాలపై వివరించారు. ఈ మేళా కార్యక్రమంలో రామడుగు, బోయినిపల్లి, కొత్తపల్లి, మానకొండూర్, ఎస్పీంఎలు అజ్మత్ ఆలీ, స్వామి, మహేష్, వీణాశ్రీ, మెయిల్, ఓవర్ సీర్లు మల్లేశం, శేఖర్, ఆయా సబ్ పోస్టాఫీసుల పరిధిలోని బ్రాంచి పోస్టుమాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్రకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**రామడుగు ప్రభాతవార్త:**
మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ద్వారక తిరుమల రాజమండ్రి, అన్నవరం, సింహచలం, అరకు - బొర్ర గుహలు, కైలాసగిరి, ఋషకొండ బీచ్, రామకృష్ణ బీచ్, ఫిష్ హార్బర్, భద్రాచలం తదితర ప్రాంతాలకు విజ్ఞాన విహారయాత్రలో బాగంగా ప్రధానోపాధ్యాయులు జిపివి రంగనాథ శర్మ ఆద్వర్యంలో గురువారం విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. ఉపాధ్యాయులు అవదూత శ్రీనివాస్ కె.ఈ. శ్రావణ్‌కుమార్, జట్టి రవీందర్, పద్మజారాణి, రూపరాణి, (పిఇటి) శంకరయ్యలు ఈ యాత్రలో పాల్గొన్నారు.



# నాగిరెడ్డిపూర్‌లో ప్రజాపాలన గ్రామసభ ప్రశాంతం

## ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న మండల తహసీల్దార్ రమేష్

**గంగాధర,ప్రభాతవార్త.**
తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకొని రూపొందించిన ప్రజాపాలన గ్రామసభ మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో గురువారం ప్రశాంతంగా జరిగింది. మందస్తుగా లబ్దిదారులకు దరాఖాస్తులు ఇంటింటి పంపిణి చేయాలని మండల తహసీల్దార్ రమేష్ గ్రామ సర్పంచ్, కార్యదర్శిలకు సూచించినట్లు తెలిపారు. దీనితో గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా ఏర్పాట్ల మద్య లబ్దిదారులు గ్రామ పంచాయితీ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరాఖాస్తులు సమర్పించారు. దాదాపు 580 దరాఖాస్తులు వచ్చినట్లు అధికార వర్గాల తెలిపాయి.ప్రారంభం అయిన మొదటిరోజు భారీగా దరాఖాస్తులు రావడం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చొరవ తీసుకొని దరాఖాస్తులు స్వీకరిస్తునట్లు ఎంపివో జనార్దన్‌రావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల లక్ష్మి, సంచాయితీ కార్యదర్శి అమీర్, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల వద్దకు పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

## : మున్సిపల్ చైర్మన్ రాజు

<u>చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త</u>

కెతెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా గురువారం స్థానిక 14,16 వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామ సభల్లో ఆర్డిఓ జగన్నాధరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగు తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల నాయకత్వం లో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు ఆఫీసర్ పద్మజారాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ ధనుంజయ్య, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, పోలోజు శ్రీధర్‌బాబు, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్,




గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, ఆవుల ఏసుదాసు, కానుగుల వెంకటయ్య, బడుగు అంజయ్య, ఎండి.ఖలీల్, హరీష్, రియాస్, రాకేష్‌రెడ్డి, రాఘవేంద్ర, చిలివేరు కృష్ణ తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

<u>పెద్దవూర, జనవరి 4 ప్రభాతవార్త:</u>



పెద్దవూర మండలంలోని మల్లేవానికుంట తండా, పూల్యాతండాలకు చెందిన రమావత్ గుణ్య, రమావత్ కేశవులు, రమావత్ నాగరాజు, ముడావత్ బుజ్జి, ప్రభాకర్, రమావత్ పాండు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించడంతో వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను పరమార్శించి వారి కుటుంబాలకి ఆర్ధిక సహాయంను గురువారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అందజేశారు. వారి వెంట పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, కిలారి మురళీయాదవ్, సల్ల హనుమంత్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్తీ శ్రీను, గుంటూరు రాములు, వెంకట్‌నాయక్, లాలునాయక్, లక్ష్మణ్‌నాయక్, బాబునాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

<u>బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త</u>

స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాల్లో భాగంగా జిల్లా యువజన సంఘాలు ఆద్వర్యంలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి రూపొందించిన గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాల వాల్ పోస్టర్లను గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 12 నుంచి మూడు రోజుల పాటు స్థానిక సిఎస్ఎన్ఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించే జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాలకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చింతల లక్ష్మీనారాయణ,




సోమారం శంకర్, కడెం సాయిలు, జాన మల్లేశం, మద్దూరి జంగయ్య, బత్తుల భానుచందర్ తదితరులున్నారు.

# కొనసాగుతున్న ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ

**-ఆరవ రోజు 2954 ధరఖాస్తులు**

**-ఎమ్మార్వో శంషుద్దీన్**


<u>చింతపల్లి, ప్రభాతవార్త :</u>



చింతపల్లి మండలంలో ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల ధరఖాస్తుల కార్యక్రమం గురువారం నాటికి 6వ రోజుకు చేరింది. చింతపల్లి మండలంలోని చింతపల్లి, నసర్లపల్లి, ఉప్పరపల్లి, కుర్మపల్లి, గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారుల నుండి 2954 ధరఖాస్తులను స్వీకరించినట్లు ఎమ్మార్వో శంషుద్దీన్ తెలిపారు. గ్రామాల వారీగా చింతపల్లి 1321,నసర్లపల్లి 706, ఉప్పరపల్లి 169, కురంపల్లి 758, ధరఖాస్తులను ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, ఎంపీపీ కొండూరి భవాని, పవన్‌కుమార్, ఎంపీడీవో రాజు, పలుశాఖల ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు నాయకులు,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వెంకిర్యాల గ్రామంలో ప్రజా పాలన

<u>బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త</u>



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో గురువారం ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దిదారుల నుంచి ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో చెరుకు అచ్చయ్యగౌడ్, ఎంపిటిసి గండు వసంత బసవయ్య, పంచాయతీ కార్యదర్శి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు వెంకటేశం, ఉప్పల మల్లేశం, నాశబోయిన అనిల్‌కుమార్, పాల భాస్కర్, గాయపాక తదితరులున్నారు.

# ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**...సర్పంచ్ వెంకటయ్య**


<u>చండూరు,4జనవరి,ప్రభాతవార్త:</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పల్లె వెంకటయ్య అన్నారు. గురువారం బంగారిగడ్డ గ్రామ సభలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ ధరఖాస్తుల ద్వారా తమకు కావాల్సిన పథకాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాకూబ్ నాయక్, ఎంపిటిసి పల్లె వెంకన్న గౌడ్, పంచాయతీ కార్యదర్శి కోటి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

<u>చింతపల్లి, ప్రభాతవార్త :</u>



చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలోని జయ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జిట్టే శిరీష అబ్బయ్యల వివాహ వేడుకలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట జడ్పీటీసీ కంకణాల ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వింజమూరు రవి, జిట్టే రవి, బాధపెల్లి నిరంజన్‌గౌడ్, పులి రాజుగౌడ్, నట్వ గిరిధర్, గడ్డం శేఖర్, మాస భాస్కర్, జిట్ట జగదీష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్‌ఫెయిర్ వేడుకలు

<u>బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త</u>



వలిగొండం (బీబీనగర్) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం జన్య ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జన్య సైంటిఫిక్ రంగోళి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహాయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులరాలు కల్పన మాట్లాడుతూ జన్య ల్యాబ్ ఇన్ ఎ బాక్స్ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ బ్రిస్టల్ ఆద్వర్యంలో సమకూర్చిన బోధనా, అభ్యాసన పరికాల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్నటువంటి సైన్స్, గణితం అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, జన్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులను కలిసిన పివి శ్యాంసుందర్‌రావు

<u>చండూరు,4జనవరి,ప్రభాతవార్త:</u>

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండల పరిధిలో ఉన్న బిజెపి నాయకులను గురువారం గత పార్లమెంటు అభ్యర్ధి పివి శ్యాంసుందర్‌రావు మండల నాయకులని కలిశారు. రానున్న ఎన్నికలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, సూరేపల్లి శివాజి, జిల్లా నాయకులు బొమ్మరగోని రాజు, ప్రధాన కార్యదర్శులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం,తడకమల్ల శ్రీధర్, మండల కార్యదర్శి పడసబోయిన శ్రీను,సోషల్ మీడియా ఇంచార్జ్ కారింగు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజాపాలనతో ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు అందించనున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలనలో ఆయన పాల్గొన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన పలువురిని అప్యాయంగా పలకరించారు. ప్రజలు అందిస్తున్న దరఖా స్తులను స్వయంగా పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ ప్రజలు తమ పార్టీపై నమ్మకంతో అధికారం కట్టబెట్టారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తుందని మిగతా గ్యారంటీలను ప్రభుత్వం త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో ప్రభుత్వ పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేరుస్తు ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రతీ ఇంటికి చేరే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నాగుల సత్యనారాయణగౌడ్ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండూరి గాంధీ, గడ్డం నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, పాపగారి రాజుగౌడ్, ఎంపీటీసీ పర్శరాములు జిల్లా అధికార ప్రతినిధి మూల రాంచంద్రారెడ్డి, వార్డ సభ్యులు నుస్రత్,బీసీ, ఎస్సీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు గుర్రం రాజుగౌడ్, పంతం సురేష్, గంగి స్వామి, తాజొద్దిన్, దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, ఎడబోయిన ప్రభాకర్, గోపగారి లక్ష్మీనారాయణగౌడ్, యెల్లే బాలకృష్ణ, అక్బర్‌హుస్సేన్, అజం, గణేష్‌గౌడ్, జంగం రాజు, రాజబోయిన లచ్చయ్య, మేడ భాస్కర్, బలరాంరెడ్డి, మోహన్‌నాయక్‌లతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సర్వోదయ మిత్రమండలితో ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటాం

హనుమకొండ విద్యావిభాగం, ప్రభాతవార్త :



2013వ సంవత్సరంలో నా ముగ్గురు మిత్రులతో కలిసి విద్య రంగంలో ప్రభుత్వ పాఠశాలలను ముందు వరుసలో నిలిపేందుకు స్థాపించిన స్వచ్ఛంద సంస్థనే ఈ సర్వోదయ మిత్రమండలి అని దాని వ్యవస్థాపక సభ్యుడు 60వ డివిజన్ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. గత నెల డిశంబర్ 18న హనుమకొండ జిల్లాలోని మార్కజి, శాయంపేట్, వడ్డేపల్లి, సోమిడి ప్రభుత్వ పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయన, గణితి ఏరోస్పేస్ అంశాలలో ప్రతిభా పరీక్షను 600 మంది విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి పాఠశాల నుండి మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి నగదు పురస్కారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక సభ్యులు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ కార్పొరేటర్ డా.ధాస్యం అభినవ్ భాస్కర్ హాజరై ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, శాయంపేట్ ఇంచార్జ్ హెడ్ మాస్టర్ దేవమణిలతో కలిసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా రూ.2వేలు, జ్ఞాపిక, రెండో బహుమతిలో రూ.1500 నగదు పురస్కారం, జ్ఞాపిక, మూడవ బహుమతిగా రూ.1000, నగదు పురస్కారాలను ప్రత్యేక బహుమతిగా జ్ఞాప్తికను ఇలా నాలుగు పాఠశాలల విద్యార్థులకు దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో ఆయన అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. 10 ఏండ్లుగా విద్య, వైద్య రంగాల్లో మా సర్వోదయ, దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించామని, మన హనుమ కొండలో వడ్డేపల్లిని, వికారాబాద్ జిల్లాలో గొట్టిముక్కల ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని ఎన్నో సేవా కార్యక్రమాలను చేసుకుని నేడు నెమ్మదిగా మరిన్ని స్కూళ్ళకు మా సేవలను విస్తరిస్తున్నామని ఆయన అన్నారు. మీ బలమైన భవిష్యత్తుకు పునాది పాఠశాల కాబట్టి ఈ స్థాయిలో మీరు ఇంత గొప్పగా మేము నిర్వర్తించిన టాలెంట్ టెస్‌టలో అన్ని ప్రాంతాల్లో కంటే మాన మార్కజి పాఠశాల విద్యార్థి విశ్వతేజ ఉత్తమ ప్రతిభ కనపర్చడం ఈ కార్యక్రమం నిర్వహి ంచినందుకు నాకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ నాలుగు పాఠశాలలకు అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటామని, ఇలాంటి పరీక్షలు ఇంకెన్నో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అలాగే ప్రతిభా పరీక్షలో పాల్గొన్న, గెలుపొందిన విద్యా ర్థులు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యా యురాలు దేవమణి మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అండగా నిలుస్తున్న సర్వోదయ మిత్రమండలి, అలాగే ఒక ఉపయుక్త ప్రతిభా పరీక్షను నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు చాలా ఉపయోగకరమైన అంశాలతో కూడిన పరీక్షను తమ విద్యార్థులకు నిర్వహించినందుకు సర్వోదయ టీంను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, రాజిరెడ్డి, సదానందం, సర్వోదయ బాధ్యులు పిన్నింటి విజయ్‌కుమార్, మోడెం రాజేష్, మద్దెల కార్తీక్, చంచు కార్తికేయ, శివ, యువత కొల్లూరి ఆదిత్య, అభిలాష్, బయ్య కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడాకారుడుని అభినందించిన సీపీ

ప్రభాతవార్త- బాలసముద్రం:

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌లో హాకీ క్రీడలో రాణించిన విద్యార్థిని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌తా అభినందించారు. సుబేదారి ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ షూకుర్ తనయుడు మహమ్మద్ అబ్దుల్ హన్నన్ గత నెల డిసెంబర్ 28 నుంచి జనవరి 1వ తేది వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియార్ జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్రం తరుపున హాకీ క్రీడలో పలు పోటీల్లో పాల్గొని తెలంగాణ హాకీ జట్టు గెలుపులో కీకలంగా నడిచాడు. ఈ సందర్భంగా క్రీడల శాఖ జారీ చేసిన సర్టిఫికెట్స్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ హాకీ క్రీడాకారుడు హనన్నన్ అందజేశారు. ఈ సందర్భంగా క్రీడల శాఖ జారీ చేసిన సర్టిఫికెట్‌ను వరంగల్ పోలీస్ కమీషనర్ హాకీ క్రీడాకారుడు హాన్నన్ అందజేశారు. ఈ సంరద్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని, ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహిస్తూనే తన కుమారుడిని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించిన సుబేదారి ఇన్‌స్పెక్టర్ షకూర్‌ను పోలీస్ కమీషనర్ అభినందించారు.



## బైక్ ప్రమాదంలో ఒకరి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:





హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన మండ దేవరాజు (24) తన స్నేహితుడు కలిసి ఒకరి బైక్‌ను మరొకరు మార్చుకొని గూడూరు నుండి అంబాల వైపు వెళ్తుండగా అదుపు తప్పి దేవరాజ్ బైక్ (టిఎస్ 22 ఏ 5406) చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందించగా ప్రమాద స్థలానికి చేరుకుని ఎస్ఐ కరుణాకర్, పోలీస్ సిబ్బంది చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని ఎంజీఎంకు ఆసుపత్రికి తరలించారు. కాగా దేవరాజ్ కి తల్లి సంధ్య, అన్న నాగరాజు కలరు.

## అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తంలోని ఐదు రకాల గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం పరకాల నియోజకవర్గం పరిధిలోని పెంచికల్‌పేట గ్రామంలో అభయహస్తం, ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జి.రామ్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బి.రాజేందర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను, ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల కోసం అర్హులైన వారందరు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం గ్యారంటీలను అర్హులైన ప్రజలకు అందజేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని డిసెంబర్ 28వ తేది నుండి జనవరి 6వ తేది వరకు నిర్వహిస్తుందన్నారు. ఒకే దరఖాస్తు పత్రంలో వివిధ పథకాలను దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేది అయిన జనవరి 6వ తేది నాటికి ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సర్పంచ్ కోరె లలిత, అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపిపి సుమలత, డ్పిటిసి రాధిక, ఎంపిటిసి మమత, ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి బిల్లులు మంజూరు చేయాలి

ప్రభాతవార్త-బాలసముద్రం:

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకంలో పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఇండ్లు నిర్మాణం చేపట్టిన 3వేల మంది లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం మేనిఫేస్టోలోని ఆరు గ్యారంటీల్లోని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల్లోకి చేర్చి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ని కలిసి కోరారు. గృహాళక్ష్మి పథకంలో రూ.3లక్షల ఆర్థిక సహాయం అందుతుందని ఉద్దేశంతో లబ్ధిదారులంతా పాత గృహాలు, కూల్చేసి నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ప్రతి లబ్ధిదారుల ఇంటికి అధికారులు నేరుగా పరిశీలించి మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారగానే గృహలక్ష్మి పథకం రద్దు చేసినట్లు ఉత్తర్వులు విడుదల చేశారు. మల్లి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటిస్తే ప్రస్తుతం పురోగతిలో ఉన్న ఇండ్ల లబ్ధిదారులు రోడ్డున పడుతారని తెలిపారు. ఇండ్లులేని నిరుపేదల పరిస్థితి దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

# ప్రజాపాలనతో పేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





### - మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి

**మంథని - ప్రభాతవార్త:** ఎని ్నకల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారెంటీ పథకాలను అర్హులైన వారికి అందించటానికి గాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వార దరఖాస్తులలు స్వీకరిస్తుందని 13వ వార్డు కౌన్సిలర్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పెంజరుకట్ట వీధిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్న తమ నాయకుడు ప్రస్తుత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆలోచనలో నుండి పుట్టినవే ఆరుగ్యారెంటీ పథకాలని వాటిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులైన వారందరికి పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆమె అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగదని అన్నారు. ఇదిలా ఉండగా ప్రజాపాలనలో భాగంగా విధుల్లో పాల్గొన్న ఉద్యోగులందరికి కౌన్సిలర్ రమ సురేష్‌రెడ్డి భోజనవసతి కల్పించారు. కాగా పట్టణంలోని 13వార్డుల్లో ప్రజాపాలన నిర్వహించగా కేవలం 13వ వార్డు కౌన్సిలర్ విదుల్లో ఉన్న ఉద్యోగులకు బోజన వసతి కల్పించటం పట్ల ఉద్యోగలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమ నాయక్, సిడిపివో పద్మశ్రీ, మాజీ వార్డు సభ్యురాలు యెల్లంకి రాధిక, కాంగ్రెస్ నాయకులు టింకు, వంశీతో పాటు వివిధ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆరవరోజు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలో, బాలరాజ్‌పల్లి గ్రామాల్లో గురువారం రోజున ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలందరి నుంచి అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తులను స్వీకరించి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నాము. ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. దానిని కూడా అమలు చేస్తామని అలాగే కొత్త రేషన్ కార్డులను ఖచ్చితంగా ఇస్తామని అన్నారు. నిరుపేదలందరికి సంక్షేమ పథకాలను అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, తహసీల్దార్ బసీరుద్దీన్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీవో కిరణ్, సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్, ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, పూల్లూరి వేణుగోపాల్‌రావు, లోక జలపతిరెడ్డి, బొజ్జ శ్రీనివాస్, పోట్టాల శంకర్, గొట్టుముక్కుల రవీందర్‌రెడ్డి, కొమ్మ పోచాలు, సిరికొండ కొమురయ్య, బండి స్వామి, మానుమండ్ల శ్రీనివాస్, ముమ్మాడి రవి, ఎదుళ్ళ కనకయ్య, ఈర్ల స్వామి, ఒరుగంటి రవీందర్‌రావు, తీగల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన ఎంపీటీసీ మమతా ప్రదీప్‌కుమార్



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రం నుండి పెద్దపల్లి వెళ్లే రోడ్డు శిథిలమై గుంతలమయమై నరకప్రాయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని వెంటనే ఆ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించేలా చూడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు జూలపల్లి ఎంపీటీసీ సభ్యురాలు అమరగాని మమతా ప్రదీప్‌కుమార్ వినతిపత్రం అందించారు. జూలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం రోజున ప్రజాపాలన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఎంపీటీసీ సభ్యురాలు జూలపల్లి ప్రజా సమస్యలపై విజ్ఞప్తి చేశారు. గత పదిసంవత్సరాలుగా రోడ్డు నడవడానికి కూడా వీలు లేకుండా తయారైందని, ఎన్నోసార్లు గత ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు భారీ మెజారిటీని ఇచ్చి గెలిపించిన జూలపల్లి మండల ప్రజల ఇబ్బందులు తొలగించేలా చూడాలని కోరారు. అలాగే జూలపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లే మెయిన్‌రోడ్డు బురదమయమై గుంతలమయమై గత ఆరు సంవత్సరాలుగా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని దాన్ని కూడా త్వరగా పూర్తిచేయించాలని, జూలపల్లి నుండి కరీంనగర్ వెళ్లే మెయిన్ రోడ్డులో వాగుపైన 50 ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలవస్థకు చేరుకుని చిన్న వానకే బ్రిడ్జి మునిగిపోతూ రాకపోకలకు అంతరాయం కలుగుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారు కూడా ఆసుపత్రికి వెళ్లాలంటే వెళ్లలేని వర్షాకాలంలో తయారవుతుందని ఆ బ్రిడ్జిని ఎత్తు పెంచి నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చూడాలని కోరారు.

# ఆరు గ్యారంటీలను ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట

**ఎలిగేడు,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలను ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. గురువారం ఎలిగేడు మండలం లోకపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల పెంపును అమలు చేశామన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేయూత పథకం ద్వారా అర్హులైన మహిళలకు 2500 కొత్తరేషన్‌కార్డులను అందిస్తామని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికై మొదిసారి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దేవరనేని ప్రభావతి, మాజీ సర్పంచి ప్రసాద్‌రావు, ఉపసర్పంచ్ సుంచు మల్లేశం, తహసీల్దార్ స్వర్ణలతో పాటు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ కన్వీనర్గా న్యాతరి పోచయ్య

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం ఎలిగేడు మండల కేంద్రంలో సమావేశమై నూతన ఎమ్మార్పీఎస్ బాడీని ఎన్నుకుంటున్నట్లు మండల ఇన్చార్జి సిరిసిల్ల శంకర్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్గా న్యాతరి పోచయ్య, కో కన్వీనర్‌గా జల్లి రమేష్‌లను ప్రకటించామన్నారు. ఏబిసిడిల వర్గీకరణ కోసం మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవ్వంపల్లి బాపయ్యలతో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మంథనిలో ఘనంగా అనఘాష్టమి వ్రతం



**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో గురువారం అనఘాష్టమి వ్రతాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. దత్తనవరాత్రుల అనంతరం వచ్చే అష్టమి రోజున ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు. దత్తాత్రేయ స్వామి అర్ధాంగిపేరు అనఘా దేవీగా పిలుస్తారు. అనఘా దేవీలో రాజరాజేశ్వరి, మహాలక్ష్మి, మహాంకాళి, మహాసరస్వతి లక్షణాలు నిండుగా ఉన్నాయని శాస్త్రాల్లో చెప్పబడినవి, ఈ వ్రతంను తూర్పు ఈనాశ్య దిక్కులో వ్రత పీఠను ఉంచి వ్రతం నిర్వహిస్తారు. కాగా ఈవ్రతాన్ని దేవాలయం పూజారి కొల్లారం వెంకట్రాజం దంపతులతో పాటు పట్టణంలోని పలువురు దంపుతులు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కొండగట్టు అంజన్న ఆశీర్వాదం



**మల్యాల, ప్రభాత వార్త:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గురువారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి అర్చకులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేసి శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులను అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆలయ సూపరిండెంట్ సునీల్, కొండగట్టు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# పుస్తెమట్టెల వితరణ

**జూలపల్లి,ప్రభాతవార్త :** పుస్తెమట్టెల వితరణ, ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల కేంద్రం ఆధ్వర్యంలో మావురం లక్ష్మి లస్మయ్య దంపతుల కుమార్తై స్రవంతి పెళ్లికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుస్తె మట్టెలను అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ మేనేజర్ సుధాకర్, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు మూడపల్లి బాలకృష్ణ, సూపర్‌వైజర్ రాజుకుమార్, కార్యదర్శి పెసరు నరేష్, సీపెల్లి గోపాలకృష్ణ, కంకణాల జ్యోతిబసు, మావురం స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# జనవరి ఆరు వరకు ప్రజలు దరఖాస్తులను సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు జనవరి 6 వరకు ప్రజల నుచి దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41, 42వ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజా పాలన కేంద్రాలకు వచ్చే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామగుండంకార్పొరేషన్ పరిధిలో తాగునీటి సరఫరా ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. రామగుండం పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున ఆనమని తెలిపారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సైతంమౌళిక సదుపాయాలు కల్పించి, కార్పొరేట్‌కు ధీటుగా విద్య భోదిస్తున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ గ్యారెంటీలతోపాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు



చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ ద్వారా స్వీకరించాలని, వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్ రావు, కార్పొరేటర్లు బాలరాజు, విజయ, సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులున్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

**- దరఖాస్తులను ఆన్‌లైన్ లో నమోదు చేయాలి**



**ఓదెలు, ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ద్వారా ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్న గ్రామాలలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గురువారం పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఓదెల మండలంలోని కొలనూర్, పెద్ద కొమిర గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దరఖాస్తుదారులను వారి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీల పై ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులన్ని ఆన్‌లైన్ నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. అదే విధంగా ప్రతి దరఖాస్తుదారునికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రశీదు ఇవ్వాలని అన్నారు. ఈనెల 6వ తారీఖువరకు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని ఆ తర్వాత ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఎంపిడివో కార్యాలయానికి వచ్చి ఇవ్వాలని, అదే విధంగా ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇలాంటి కార్యక్రమం ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్ మోహన్ రెడ్డి, తహాశీల్దార్ కె. యాకన్న, ఎంపివో వాజీద్, సర్పంచులు మూల ఉమామహేశ్వరి, ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ మనమ్మ, ఉప సర్పంచ్ గొలి లింగారెడ్డి తోపాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంధులు ఆదర్శప్రాయులు

**- ప్రతి మనిషి తన నైపుణ్యాలను వినియోగించి అద్భుత విజయాలను సాధించాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త :** పంచేంద్రియాలలో ప్రధానమైన కంచిచూపు లేకపోయిన అనుకున్న లక్ష్యాలను చేరుకోగలిగే అందులను 10 శాతం ఆదర్శంగా తీసుకున్న అసాధ్యం అనుకున్న గొప్ప గొప్ప విజయాలను సొంతం చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం లూయిస్ బ్రెయిలీ 215వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాల, శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ .. అంధత్వం కొంత లోటు కల్పించినా, జ్ఞాన నేత్ర రూపంలో అంధులు ప్రపంచాన్ని చూడగలిగే శక్తితో అర్ధవంతమైన జీవితాన్ని గడుపుతారని పేర్కొన్నారు.






అంధత్వం అనే వైకల్యం కారణంగా ఎవరు నిరుత్సాహ పడకూడదని, కేవలం 48 సంవత్సరాల జీవన గమనంలో అంధుల కొరకు లూయిస్ బ్రెయిలీ లిపిని సృష్టించారని దీని ఆధారంగానే రాయడం, చదవడంతో పాటు బ్రెయిలీ లీపితో కంప్యూటర్‌లపై కూడా పనులు చేసుకోగలిగామని అన్నారు. వైకల్యంతో సంబంధం లేకుండా ప్రతి మనిషిలో ఏదో ఒక నైపుణ్యం దాగుంటుందని, దానిని గుర్తించి సరిగా వినియోగించుకుంటూ కష్టపడి అద్భుతమైన విజయాలు సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, పాఠశాలలో లఘు నాటికలు, ప్రదర్శించి, పాటలు పాడిన విద్యార్థులను ఆప్యాయంగా పలకరించడంతో పాటు, క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. అనంతరం విద్యార్థులకు కీ బోర్డ్ ప్లే ఉచిత శిక్షణ ఇస్తున్న రాజ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో సరస్వతి, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ ప్రెసిడెంట్ సురేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, చైర్మన్ సింగరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, చైల్డ్ లైన్ కో.ఆర్డినేటర్ సంపత్, సఖీ నిర్వహకురాలు రజిని, మహిళా హబ్ కో.ఆర్డినేటర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ సంయుక్త సంచాలకులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చెల్పూర్ జెడ్పిహెచ్ పాఠశాలను వరంగల్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు సత్యనారయణరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమంలో భాగంగా విద్యాబోధన జరుగుతున్న తీరును, 10 తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వాహణకు సంబంధించిన విషయాలను పరిశీలించారు. వివిధ విషయంశాలకు సంబంధించి విద్యార్థుల ప్రతిభను పరిక్షించారు. విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం పెంచేందుకు దోహదపడాలని, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులు అనురాదకు, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కటకం మృత్యుంజయం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం గురువారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం గాంధీ భవన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



